# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 240 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | సోమవారం 20 అక్టోబర్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 240 20-10-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-







## ఏఐకి చిరునామాగా..
# ఏపీని మార్చుతాం

- గూగుల్ రాకపై మూర్ఖుల విమర్శలను పట్టించుకోం
- జీఎస్టీ సంస్కరణలతో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ. 15 వేలు ఆదా
- రాష్ట్రాన్ని పీడించిన రాక్షసుణ్ణి ప్రజలు ఓటుతో తరిమేశారు
- వైకుంఠపాళి వద్దు.. సుస్థిర పాలనతోనే అభివృద్ధి
- విజయవాడ పున్నమి ఘాట్‌లో నిర్వహించిన దీపావళి వేడుకల్లో సీఎం చంద్రబాబు చంద్రబాబు
- బీసెంట్ రోడ్‌లో చిరు, వీధి వ్యాపారులతో మాట్లాడిన సీఎం... జీఎస్టీ సంస్కరణలతో ధరల తగ్గింపు గురించి అడిగి తెలుసుకున్న చంద్రబాబు







విజయవాడ అక్టోబర్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

విశాఖపట్నానికి గూగుల్ ఏఐ డాటా సెంటర్ రావడాన్ని జీర్ణించుకోలేని కొందరు మూరు?లు రాజకీయ కక్షతో అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని, అటువంటి వారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏర్పాటు వల్ల 12 దేశాలకు సేవలు అందుతాయన్నారు. గూగుల్ సంస్థ అమెరికా వెలుపల, విదేశాల్లో పెడుతున్న అతి పెద్ద పెట్టుబడి

- తరువాయి 2లో..

## అందరం కలిసికట్టుగా రాష్ట్రాన్ని
# పునర్నిర్మించుకుందాం

- మళ్లీ తెలుగువారు గర్వంగా తలెత్తుకునే పరిస్థితి రావాలి
- చంద్రబాబు గారిని అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు ఎన్‌ఆర్‌ఐలు అండగా నిలిచారు
- ఏపీకి గత 16 నెలల్లోనే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి
- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నాం
- కేంద్ర సహకారం వల్ల గూగుల్ సిటీ రాష్ట్రానికి వచ్చింది
- ఆంధ్ర రాష్ట్రం కోసం ఎన్‌ఆర్‌ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి

ఆస్ట్రేలియా తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి నారా లోకేష్



**సిడ్నీ (ఆస్ట్రేలియా):** అందరం కలిసికట్టుగా రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకుందాం. మళ్లీ తెలుగువారు గర్వంగా తలెత్తుకునే పరిస్థితి రావాలి. ఆంధ్ర రాష్ట్రం కోసం ఎన్‌ఆర్‌ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ ప్రాంగణంలోని బ్రూవర్స్ పెవిలియన్ నోబుల్ డైనింగ్ రూమ్ లో ఏపీ ఎన్‌ఆర్ టి ఆధ్వర్యంలో జరిగిన ఆస్ట్రేలియా తెలుగు డయాస్పోరా సమావేశానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఏ దేశానికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారు. ఈ ప్రపంచంలో తెలుగు వాళ్ళు లేని దేశం ఏదీ లేదు. అమెరికా నుంచి ఆస్ట్రేలియా వరకు మనదే డామినేషన్. నేను ఎయిర్ పోర్ట్ దగ్గర నుంచి చూస్తున్నాను. ఆస్ట్రేలియా ప్రభుత్వం కూడా

- తరువాయి 2లో..






## ఏపీ ఇండస్ట్రియల్ క్లస్టర్లలో ఆస్ట్రేలియా పెట్టుబడులకు
# సహకరించండి...

**ఆస్ట్రేలియా-ఇండియా స్టేట్ ఎంగేజ్ మెంట్ ఎజెండాలో ఏపీని చేర్చండి**

**ఆస్ట్రేలియా-ఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్ మెక్ కే తో మంత్రి లోకేష్ భేటీ**








**సిడ్నీ (ఆస్ట్రేలియా):** ఆస్ట్రేలియా - ఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్ జోడి మెక్ కే తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సిడ్నీలో సమావేశమయ్యారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... కీలకమైన పెట్టుబడులకు గమ్యస్థానంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ను ఆస్ట్రేలియా-ఇండియా సీఈవో ఫోరం స్టేట్ ఎంగేజ్ మెంట్ ఎజెండాలో చేర్చాలని కోరారు. ఏపీఈడీబీ, సీఐఐ, బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా సంయుక్తంగా నిర్వహించే ఆస్ట్రేలియా-ఏపీ సీఈవో రౌండ్ టేబుల్ సమావేశానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ లోని ప్రధాన ప్రాజెక్టుల్లో (ఎనర్జీ, ఓడరేవులు, లాజిస్టిక్స్, డిజిటల్ రంగాల్లో) భాగస్వామ్యం వహించేలా ప్రముఖ ఆస్ట్రేలియన్ సీఈవోలకు మా రాష్ట్ర ప్రత్యేకతలను తెలియజేయాలని అన్నారు. తదుపరి సీఈవోల ఫోరం సెషన్ లో ఏపీ భాగస్వామ్యాన్ని అనుమతించాలని, ఆ సెషన్ లో ప్రాధాన్యత రంగాలు, పెట్టుబడికి సిద్ధంగా ఉన్న ప్రాజెక్టులను ప్రదర్శిస్తామని చెప్పారు. ఫోరం వాణిజ్య, పెట్టుబడుల ఎజెండాలో "ఇన్వెస్టింగ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ %-% గేట్ వే ఈస్ట్ కోస్ట్ ఆఫ్ ఇండియా" అనే అంశంపై ఉమ్మడి నివేదికలకు అవకాశం కల్పించాలని అన్నారు. ఏపీలోని కృష్ణపట్నం,

- తరువాయి 2లో..



## ప్రజల జీవితాల్లో వెలుగులు
# నింపేది దీపావళి

**చంద్రబాబు, జగన్, పవన్‌కల్యాణ్**




అమరావతి అక్టోబర్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

విజయాలకు ప్రతీకగా దీపావళి జరుపుకుంటామని, ఈ ఏడాది పండగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, వైసిపి అధినేత వైఎస్ జగన్, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఆకాంక్షించారు. ఈ పర్వదినం సందర్భంగా తెలుగు ప్రజలందరికీ ఆదివారం వేర్వేరు ప్రకటనల ద్వారా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి అంటేనే కాంతి, చీకటిపై వెలుగు, చెడుపై వెలుగు, చెడుపై మంచి జ్ఞానం, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయాలకు ప్రతీక అని నేతలు పేర్కొన్నారు.

## పెట్టుబడులే కాదు..
# పాలసీ మేకింగ్‌పైనా చర్చ

- నాలెడ్జ్ షేరింగ్, మేధోమథనానికి వేదికగా విశాఖ సీఐఐ సదస్సు
- ఏపీని ఏఐకి చిరునామాగా మారుద్దాం
- విశాఖలో నవంబరు 14,15 తేదీల్లో భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి అక్టోబర్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఈ ఏడాది నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సులో పెట్టుబడులతో పాటు పాజిటివ్ పాలసీ మేకింగ్‌పై కూడా చర్చ జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం పెట్టుబడులు, ఒప్పందాలకే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్, వివిధ అంశాలపై మేధోమథనం జరిగేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం ఆదేశించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు పరిశ్రమల శాఖామంత్రి టీజీ భరత్, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఈడీబీ అధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్సు ద్వారా భారత పరిశ్రమల సమాఖ్య డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, సీఐఐ ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సులో దావోస్ తరహాలోనే పెట్టుబడిదారులు, పాలసీమేకర్ల మధ్య చర్చలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పెట్టుబడులు, ఎంఓయూలకు మాత్రమే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్ కోసం కూడా ప్లీనరీ సెషన్లు, బ్రేకవుట్ సెషన్లు నిర్వహించాలని సూచించారు. అంశాల వారీగా చేపట్టే ఈ సెషన్లలో విధానాలపై మేధోమథనం జరిగితే పరిశ్రమలకు, ప్రభుత్వానికి, ప్రజలకు మేలు జరుగుతుందని సీఎం స్పష్టం చేశారు. ఏఐ ఫర్ గుడ్, సెమీ కండక్టర్స్,

- తరువాయి 2లో..

## రాష్ట్ర ప్రజానీకానికి
# దీపావళి శుభాకాంక్షలు

**వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

అమరావతి అక్టోబర్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. అంధకారంపై వెలుగు విజయం సాధించిన దీపావళి పండుగ ప్రతి కుటుంబానికి ఆనందం, ఐకమత్యం, సంతోషం నింపాలని ఆకాంక్షించారు. ఈ దీపావళి ప్రతి ఇంటికి వెలుగు మాత్రమే కాదు, ఆశ, అభివృద్ధి, సంక్షేమం కూడా తీసుకురావాలి. మన రాష్ట్రం మరోసారి వెలుగులా ప్రకాశించడానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి, కూటమి ప్రభుత్వ కృషి పునాది అవుతుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే

- తరువాయి 2లో..

## 'నయా నరకాసురుల'ను ప్రజలు ఓడించారు

**ఓటమి అక్కసుతో కొందరు ప్రజల మధ్య చిచ్చు పెట్టే యత్నం చేస్తున్నారని జాగ్రత్తగా ఉండండి : పవన్ కల్యాణ్**

అమరావతి అక్టోబర్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



దీపావళి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పరోక్షంగా రాజకీయ ప్రత్యర్థులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'నయా నరకాసురులను' ప్రజలు ప్రజాస్వామ్య యుద్ధంలో ఓడించారని, అయితే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. తెలుగు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు! దీప కాంతులతో శోభాయమానంగా... సంప్రదాయబద్ధంగా నిర్వహించుకొనే పండుగ దీపావళి. తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు. మన భారతదేశంలో చేసుకొనే ప్రతీ పండుగకీ

- తరువాయి 2లో..

తెలుగురాష్ట్రం
దినపత్రిక

# సంపాదకీయం

## సమభావనను పెంపొందించే దీపావళి

దీపావళి అన్ని పండుగల కన్నా ప్రత్యేకమైనది. ఇది ఇల్లును, పల్లెను, పట్నాన్ని, నగరాలను దీపాలతో, రంగురంగుల వెలుగులతో నింపి వేస్తుంది. దీపావళి అంటే దీపాల వరుస. ఇది దేశంలోని వివిధ ప్రాంతాల్లో రకరకాల సాంప్రదాయాలతో, రకరకాల కథల నేపథ్యంతో జరుపుకోవడం ఆనవాయితీ. అయితే కొన్ని రకాల కథలు ప్రహసనంగా నిలిచిపోయాయి. మరి కొన్ని మరుగున పడిపోయాయి. మన దేశంలో దీపావళి జరుపుకోవడానికి వివిధ సాంప్రదాయాలకు వివిధ కథలు ఉన్నాయి. వివిధ మతాలకు ప్రత్యేకించి ఈ దేశంలో ఆవిర్భవించిన మతాలకు మతాలకు వివిధ నేపథ్యాలున్నాయి. హిందూ సాంప్రదాయం ప్రకారం నరకాసురుడు అనే రాక్షసున్ని కృష్ణుడి భార్య హతమారిస్తే దానిని పండుగగా జరుపుకుంటున్నామని మనం వింటున్నాం. చదువుతున్నాం. మరి కొన్ని చోట్ల శ్రీరాముడు లంకలో రావణున్ని చంపి అయోధ్యకు చేరుకున్న రోజునే ఈ దీపావళి జరుపుకుంటున్నామని చెప్పుకుంటాం. అయితే ఇప్పుడు ఇవి ప్రజల జీవితాల్లో ఎక్కడ మనకు కనిపించదు. రామాయణ, భారతాల్లో చదివాం కాబట్టి నమ్ముతున్నాం.అయితే మరొక సాంప్రదాయం ఇప్పటికే ప్రజలు అనుసరిస్తున్నారు. అది బౌద్ధ సాంప్రదాయం. గౌతమ బుద్ధునికి ఆయన జీవించిన కాలంలో ఎంతో మంది శిష్యులున్నారు. అందులో ఆనందుడు ఆయనకు నిత్యం అందుబాటులో ఉండేవాడు. అయితే ఆనందుని కన్నా చాలా ప్రతిభావంతంగా ఉన్న ఇద్దరు ఉన్నారు. వారి పేర్లు సారిపుత్త, మొగ్గల్లన్న (మౌద్గాలమన) వారిద్దరిని గౌతమ బుద్ధుడు ఎంతో ప్రేమతో చూసేవాడు. ఎందుకంటే వాళ్లిద్దరు ఆయన బోధనలను చాలా శీఘ్రంగా అర్థం చేసుకోవడం మాత్రమే కాకుండా, ఎంతో శక్తివంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేవారు. ఇందులో మొగ్గలన్న మరింత సమర్థవంతంగా వ్యవహరించేవాడు. అయితే వాళ్లిద్దరు బుద్ధుని కన్నా ఆరు నెలల ముందే ఈ లోకాన్ని విడిచి వెళ్లారు. ఆ సందర్భంలో గౌతమ బుద్ధుడు బుద్ధ సంఘంతో మాట్లాడుతూ, 'సారిపుత్త, మొగ్గలన్నలేని సంఘం వెలితిగా కనపడుతున్నది. వాళ్లిద్దరూ సంఘానికి పునాదిలాంటి వాళ్లు. వాళ్లిద్దరినీ మనం భౌతికంగా కోల్పోవడం ఒకింత శక్తిని తీసేసినట్టుంది' అంటూ తన మనోవేదనను ప్రకటించారు. ఇందులో సారిపుత్త సహజంగా మరణిస్తే, మొగ్గలన్నను ప్రత్యర్థులెవరో హత్య చేసినట్టు బౌద్ధ సాహిత్యం ద్వారా తెలుస్తున్నది. ఇక్కడ వీరిద్దరినీ స్మరించుకోవడం ఎందుకంటే దీపావళి సాంప్రదాయానికి మొగ్గలన్నకు సంబంధం ఉంది. ఒక రోజు బుద్ధుడు సంఘంతో సంభాషిస్తూ, మొగ్గలన్న లేవనెత్తిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్పాడు. తల్లిదండ్రులను కోల్పోయిన వాళ్లు తమ తల్లిదండ్రుల జ్ఞాపకాలను వదిలించుకోలేకపోతున్నారని, వారి కోసం ఏదైనా చేబుతారా అంటే గౌతమ బుద్ధుడు "తల్లిదండ్రులను జీవించిన కాలంలో గౌరవించాలి. ఆదరించాలి. వాళ్లు మరణించిన తర్వాత వారి ప్రేమను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం ఆశ్వీయుజ మాసంలో బౌద్ధ బిక్కులకు సంఘం దానం చేయాలి. పూలు, పండ్లు సమర్పించి, కొవ్వొత్తుల దీపాలు వెలిగించి వారిని గుర్తు చేసుకోవాలి. ఇది మరణించిన తల్లిదండ్రులను సద్గతిలోకి పంపినట్లు అవుతుంది" అని ముగించారు ఇది ఉల్లంభవ సూత్రంలో పేర్కొన్నారు. మన దేశంలోనే కాదు, చైనాలో, తైవాన్, కొరియా, జపాన్ లాంటి దేశాల్లో కూడా చాలా ప్రముఖంగా జరుపుకుంటారు. వెలుగు జ్ఞానానికి చిహ్నం. జీవితమంటే చీకటి కాదు వెలుగుల సమాహారంగా భావిస్తుంటారు. అయితే ఇప్పటికీ తెలంగాణలో పూర్వీకుల తల్లిదండ్రుల సమాధుల దగ్గర దీపాలు వెలిగించి, పూలు పండ్లు పెట్టి భక్తిశ్రద్ధలతో పూర్వీకులను గౌరవించుకోవడం ఆనవాయితీ. నేను మొదటగా దీనిని ఆదిలాబాద్ జిల్లా బెల్లంపల్లిలో చూశాను. కాని దీని గురించి విచారిస్తూ పోతుంటే తెలంగాణ అంతటా విస్తరించి ఉందని తెలుస్తున్నది. అన్ని జిల్లాల్లో సమాధులున్న చోట ఇది మనకు కనిపిస్తున్నది. అయితే హిందూ సాంప్రదాయానికి ప్రతీకగా ఉన్న బ్రాహ్మణులలో ఈ సాంప్రదాయం లేదు. ఎందుకంటే బ్రాహ్మణులు భౌతిక కాయాన్ని దహనం చేస్తారు. ఖననం చేయరు. అందువల్ల ఇది హిందువులలో కనిపించదు. అంతేకాకుండా, ఆశ్వీయుజ మాసం బౌద్ధ సాంప్రదాయంలో మరొక ప్రత్యేకతను కలిగి ఉన్నది. ఎందుకంటే బౌద్ధులు వర్షాకాలం నాలుగు నెలలు వర్షావాసంలో ఉంటారు. అంటే నాలుగు నెలలు సంచారం చేయరు. ఏదో ఒక చోట ఉండి బోధనలు చేస్తూ, నేర్చుకుంటూ తమ కాలాన్ని గడుపుతారు. అయితే వర్షాహను నుంచి బయటకు వచ్చేది ఈ నెలలోనే. వారు ఈ నెలలో బయటకు వచ్చినప్పుడు ప్రజలు సంతోషంతో ప్రతి ఊరిలో దీపాలు వెలిగించి స్వాగతాలు పలికేవారు. అంతేకాకుండా, గౌతముడు జ్ఞానంపొంది బుద్ధుడిగా మారిన 18 ఏళ్ల తర్వాత తన తండ్రి, ఆ పట్టణ ప్రజలు ఆహ్వానిస్తే వెళ్లాడు. ప్రజలంతా సంతోషంతో ఊరంతా దీపాలతో అలంకరించి స్వాగతం పలికారు. అది అమావాస్య రోజు. చిమ్మ చీకటి నూనె దీపాలు తప్ప మరొక వెలుగు లేదు. అందుకే ప్రతి ఇంటా దీపాలు వెలిగించారు. ఆ తర్వాత ఇది ఒక సాంప్రదాయంగా మారింది. ప్రతి సంవత్సరం వర్షావాసం ముగించుకొని వస్తున్న బౌద్ధ బిక్కులకు ఇంటింటా స్వాగతం పలికారు. అంటే దీపావళిగా మారిందని కూడా బౌద్ధ సాహిత్యం చెబుతున్నది. జైన మతంలో కూడా దీపావళికి ఒక స్థానమున్నది. జైన తీర్థంకరులలో 24వ గురువు మహావీరుని మహా పరినిర్యాణం. ఇదే రోజున జరిగింది. ఆయన ప్రాణం మనకు వెలుగును అందించిందని, ఆయన దీపమై నిలిచాడని భావిస్తూ, జైనులు దీపావళిని ఘనంగా జరుపుకుంటారు. దీపావళిని తమ వ్యాపార వాణిజ్యాలకు ఆరంభ దినంగా కూడా భావిస్తారు. బౌద్ధ, జైన బోధనలను వారి ఆచార సాంప్రదాయాలను కనుమరుగు చేయడానికి వారి వ్యతిరేకులు దీపావళిని జరుపుకోవడం మొదలైందని చరిత్రను పరిశీలిస్తే అర్థమవుతుంది. సమత, మమత, కరుణ, సమానత్వం, సత్యం లాంటి ఆలోచనలను ఆచరణను అందించిన బౌద్ధం మనకు ధమ్మ దీపోత్సవాన్ని కూడా ఇచ్చింది. అందుకే దీపావళి బౌద్ధుల, జైనుల పండుగగా మొదలై ఇప్పుడు అందరూ జరుపుకుంటున్నారు. బౌద్ధులు సామాజిక బాధ్యత కలిగిన వాళ్లు. దీపావళి రోజున మన పూర్వీకులను బుద్ధుడు, మొగ్గలన్న, సారిపుత్త లాంటి ఎందరో మహానుభావులను, మన పూర్వీకులను వారి కృషిని, త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరమున్నది. మనుషులందరూ సమానమేననే భావనను అందించిన బౌద్ధాన్ని అందించిన ధమ్మ దీపావళిని ఒక పండుగగా జరుపుకుందాం.

# సంతోషంగా,తగు జాగ్రత్తలతో దీపావళి జరుపుకోవాలి

## అందరికీ దీపావళి శుభాకాంక్షలు : ఎంపీ హరీష్ బాలయోగి



అమలాపురం అక్టోబర్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రజలంతా సుఖ సంతోషాలతో,తగు జాగ్రత్తలతో దీపావళి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి ఆకాంక్షించారు.ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.చెడుపై విజయం సాధించి ప్రజలకు చీకటిని పారద్రోలి వెలుగును ప్రసాదించిన దీపావళి పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుతున్నట్లు తెలిపారు.అలాగే దీపావళి బాణసంచా కాల్చే సందర్భంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్న పిల్లలు బాణసంచా కాల్చే సమయంలో పెద్దలు వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి జాగ్రత్తలు పాటించాలని ఎంపీ హరీష్ బాలయోగి కోరారు.

## ఏఐకి చిరునామాగా.. ఏపీని మార్చుతాం

కూడా ఇదే కావడం గర్వకారణమన్నారు. హైదరాబాద్ అభివృద్ధి వల్ల దేశంలో అత్యధిక తలసరి ఆదాయం అక్కడి నుంచే వస్తోందని, ఇప్పుడు ఏపీలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. ఏపీని ఏఐకి చిరునామాగా మారుస్తామని స్పష్టం చేశారు. ఏఐ వల్ల రాబోయే పదేళ్లలో ఊహించని అభివృద్ధి రాష్ట్రంలో జరగుతుందని సీఎం చంద్రబాబు చెప్పారు. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త తయారుకావాలని... ప్రపంచంలోనే తెలివైన వారికి చిరునామాగా ఏపీ ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. విజయవాడ పున్నమి ఘాట్‌లో సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన దీపావళి వేడుకల్లో సతీసమేతంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. అనాథ పిల్లలతో కలిసి క్రాకర్ షోను వీక్షించారు. అనంతరం సభను ఉద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

### రాక్షసుణ్ని ప్రజలు ఓటుతో తరిమేశారు

ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని పట్టి పీడించిన రాక్షసుణ్ని ప్రజలు ఓటు ఆయుధంతో తరిమేశారని, ఎన్డీఏ కూటమిని 94 శాతం స్ట్రైక్ రేటుతో గెలిపించారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 'వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కేంద్ర ప్రభుత్వం ఆక్సిజన్ అందించింది. రాష్ట్రంలో మళ్లీ వైకుంఠపాళి వద్దు. డబుల్ ఇంజన్ సర్కారుతో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందుతోంది. 2019-24 మధ్య ప్రజలెవరూ సంతోషంగా పండుగలే జరుపుకోలేదు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక ప్రజలంతా సుఖంగా ఉన్నారు. జీఎస్టీ సంస్కరణల ఉత్సవాలు దసరాతో ప్రారంభించి దీపావళి వరకూ నిర్వహిస్తున్నాం. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతోంది. జీఎస్టీ వల్ల ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.15 వేలు ఆదా అవుతోంది. దీపావళి పండుగ ఒక సందేశం ఇస్తుంది. నరకాసురుడు సమాజాన్ని అతలాకుతలం చేస్తే శ్రీ కృష్ణుడు ఆ రాక్షసుణ్ణి వధించి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాడు. అదే దీపావళిగా జరుపుకుంటున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్నాం

'15 నెలల్లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాం. తల్లికి వందనం, పింఛన్లు, స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, దీపం 2 , అన్న క్యాంటీన్లు, అన్నదాత సుఖీభవ, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం వంటి హామీలన్నీ అమలు చేశాం. ఎన్ని ఇబ్బందులున్నా ఉద్యోగులకు దీపావళి సందర్భంగా ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయించాం. పోలీస్ సోదరులకు ఒక సరెండర్ లీవ్ ఇస్తున్నాం. ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తున్నాం. 4వ తరగతి ఉద్యోగుల గౌరవం పెంచేలా రీ డిజిగ్నేట్ చేస్తాం. ఉద్యోగుల హెల్త్ కార్డుల సమస్య సహా ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తున్నాం. తెలుగుజాతి ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండాలని కోరుకుంటున్నాను. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ 25 ఏళ్లు పూర్తిచేసుకున్నారు. మోదీ సారథ్యంలో మనదేశం 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటుంది. 2047 నాటికి దేశంలోనే ఏపీ నెంబర్ వన్‌గా నిలుస్తుంది. 'అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పున్నమి ఘాట్‌లో నిర్వహించిన క్రాకర్ షోను అనాథ పిల్లలతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు వీక్షించారు.

### బీసెంట్ రోడ్డులో సీఎం

దీపావళీ వేడుకలకు హాజరయ్యే ముందు బీసెంట్ రోడ్డులో సీఎం చంద్రబాబు పర్యటించారు. పలువురు చిరు, వీధి వ్యాపారులు, జనరల్ స్టోర్, చెప్పుల షాపు నిర్వాహకులతో మాట్లాడారు. జీఎస్టీ తగ్గింపు కారణంగా వస్తువుల ధరల తగ్గుదలను గురించి ఆయా వర్గాల వారిని అడిగి తెలుసుకున్నారు. చింతలపూడి దుర్గారావు అనే వీధి వ్యాపారితో సీఎం చంద్రబాబు మాట్లాడారు. తాను ప్రమిదలు, జ్యూట్ బ్యాగులు విక్రయిస్తానని తెలిపారు. ఆయనకున్న సమస్యలను గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. మరో వీధి వ్యాపారి యక్కలి బాలకృష్ణతో మాట్లాడారు. చదలవాడ వెంకటకృష్ణారావు అనే చెప్పుల షాపు యజమానితో మాట్లాడారు. వ్యాపారం నడుస్తున్న తీరు, చెప్పులపై జీఎస్టీ ఏ మేరకు తగ్గింది, విక్రయాల గురించి అడిగి తెలుసుకున్నారు. బట్టల షాపునకు వెళ్లి అందులో సేల్స్ గర్ల్‌గా పనిచేస్తోన్న గొడవర్తి లక్ష్మీ అనే మహిళతో ముఖ్యమంత్రి మాట్లాడారు. అనంతరం కిరాణా షాపు వద్దకు వెళ్లి నిర్వాహకుడు బొడ్డు శ్రీనివాస్‌తో చంద్రబాబు ముచ్చటించారు. నిత్యవసర వస్తువులపై జీఎస్టీ తగ్గింపు ఎంత వరకు ఉందని, ధరల వ్యత్యాసం గతానికి ఇప్పటికీ ఉన్న తేడా ఏ మేరకు ఉన్నాయనే అంశాన్ని సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీసెంట్ రోడ్‌కు వచ్చిన పలువురు కొనుగోలు దారులనూ సీఎం పలకరించారు. వారితో ఫోటోలు దిగి ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## అందరూ కలిసికట్టుగా రాష్ట్రాన్ని పునర్నిర్మించుకుందాం

ఒక ఆఫీసర్ ను ఇవ్వడం జరిగింది. మా ప్రధాని గారికి కూడా ఇంతగా స్వాగతం ఉండదని అతను అంటున్నాడు. మీ జోషే వేరు. మీ మాస్ జాతర సూపర్. తెలుగుజాతికి గుర్తింపు తీసుకువచ్చిన వ్యక్తి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు. తెలుగు వాడి పౌరుషాన్ని ఢిల్లీకి పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. ఆనాడు మన ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేస్తే ఢిల్లీనే గడగడలాడించి తిరిగి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన ఏ ఆశయాలతో తెలుగుదేశాన్ని స్థాపించారో అక్కడి నుంచి జన నాయకుడు, మన నాయకుడు చంద్రబాబునాయుడు గారు ముందుకు తీసుకెళ్లారు. చంద్రబాబునాయుడు గారు తెలుగువాడి సత్తాను ప్రపంచానికే పరిచయం చేశారు. 1995లో పెద్దఎత్తున సంస్కరణలు తీసుకువచ్చి ఐటీ విద్యను దగ్గర చేశారు.

### చంద్రబాబు గారిని అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు ఎన్ఆర్ఐలు అండగా నిలిచారు

కంప్యూటర్ అన్నం పెడుతుందా అని ఆనాడు చాలా మంది ఎగతాళి చేశారు. ఫ్లైఓవర్లు కడితే అభివృద్ధి జరిగినట్లా, ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల ఏం జరుగుతుందని ఆనాడు ఎగతాళి చేశారు. ఇప్పుడు వారి నోటి నుంచి మాట రావడం లేదు. ఆయన వయస్సు 75 అయినా ఇప్పటికీ 25 ఏళ్ల కుర్రాడిలా పరిగెడతారు. ఆయన మంత్రివర్గంలో చాలా మంది యువకులం ఉన్నాం. ఇప్పటికీ ఆయన స్పీడ్ ను మేం అందుకోలేకపోతున్నాం. ఆయన క్వాంటం కంప్యూటింగ్ అంటే నాకే అర్థం కాలేదు. నేను చాట్ జీపీటీలో వెతికాను. అందుకే ఆయనను విజనరీ అంటాం. ఇంకొకరిని ప్రిజనరీ అంటాం. అర్థం అయిందా రాజా! అందరూ మిమ్మల్ని ఎన్ఆర్ఐ లు నాన్ రెసిడెంట్ ఇండియన్స్ అంటారు. నేను మాత్రం మిమ్మల్ని ఎంఆర్ఐ లు అంటాను. ఎంఆర్ఐ లు అంటే మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. సముద్రాలు దాటినా సొంత ఊరు, సొంత రాష్ట్రం అంటే మీకు ప్రేమ. చంద్రబాబు గారిని వైసీపీ ప్రభుత్వం అరెస్ట్ చేసినప్పుడు మీరంతా ఎంతో బాధపడ్డారు. ఆస్ట్రేలియా లోని ప్రతి సిటీ లో మీరు నిరసన కార్యక్రమాలు చేశారు. మా కుటుంబానికి అండగా నిలబడ్డారు. ఆ రోజు హైదరాబాద్ లో 45వేల మంది వచ్చి మాకు అండగా నిలబడ్డారు. అప్పుడే ప్రజలకు సేవ చేయాలని, ప్రజల మెప్పు పొందాలని సంకల్పించాను. సొంత రాష్ట్రాన్ని కాపాడేందుకు 2024 ఎన్నికలను మీ సొంత ఎన్నికల్లా భావించారు. మీరే ఒక ఎమ్మెల్యేగా, ఎంపీగా నిలబడితే ఎంత కష్టపడతారో అదే విధంగా ఇక్కడున్న ప్రతి వ్యక్తి కష్టపడ్డారు. కూటమి గెలుపుకోసం అహర్నిశలు కష్టపడ్డారు. దాని ఫలితమే ఈ రోజు 94శాతం సీట్లు గెలిచాం. మేం గెలుస్తామని తెలుసు కానీ.. ఇలాంటి వేవ్ వస్తుందని ఊహించలేదు. దీనివెనుక ఇక్కడున్న ప్రతి వ్యక్తి కష్టం ఉంది.

### ఏపీకి గత 16 నెలల్లోనే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి

మీరు మాకు అద్భుతమైన మాండేట్ ఇచ్చారు. 50 మంది ఎమ్మెల్యేలు మొదటిసారి గెలిచారు. అందులో నేనూ ఒకడిని. 25 మంది మంత్రుల్లో 17 మంది మంత్రులు కొత్తవారు. కసితో, పట్టుదలతో పనిచేస్తున్నాం. 1995లో ఏ మ్యాజిక్ అయితే చంద్రబాబు గారు చేసి తెలుగువారిని తలెత్తుకుని తిరిగేలా చేశారో.. అదే మ్యాజిక్ చేయాలని అహర్నిశలు కష్టపడుతున్నాం. అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండి. రెండింటినీ కలిసికట్టుగా ముందుకు తీసుకెళ్లాలి. గత 16 నెలలుగా మీరు చూస్తే.. ఏ రాష్ట్రానికి రాని విధంగా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు ఒక్క ఏపీకి వచ్చాయి. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ కూటమి ప్రభుత్వ నినాదం. అనంతపూర్ ను ఒక ఆటోమోటివ్ హబ్ గా, ఉత్తర అనంతపూర్, కర్నూలును రెన్యూవబుల్ ఎనర్జీ హబ్ గా తీర్చిదిద్దుతున్నాం. లైమ్ స్టోన్ ఉన్న దగ్గర సిమెంట్ పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నాం. చిత్తూరు, కడపను ఎలక్ట్రానిక్స్ మ్యానుఫాక్చరింగ్ హబ్ గా మారుస్తాం. నెల్లూరుకు రిఫైనరీని కూడా తీసుకురాబోతున్నాం. ప్రకాశం జిల్లాను సీబీజీ హబ్ గా, కృష్ణా, గుంటూరు జిల్లాలను క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీగా, ఉభయ గోదావరి జిల్లాలను ఢిఫెన్స్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కష్టపడుతున్నాం. కర్నూలుకు డ్రోన్ సిటీని ఇప్పటికే ప్రకటించాం. పనులు కూడా మొదలుపెడుతున్నాం. ఉత్తరాంధ్రను మెడికల్ డివైజ్ మ్యానుఫాక్చరింగ్, ఫార్మా హబ్ తో పాటు స్టీల్ సిటీగా, ఇప్పుడు ఏకంగా డేటా సిటీగా తీర్చిదిద్దుతోంది మీ ప్రజా ప్రభుత్వం.

### ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నాం

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నాం. దేశంలో చాలా రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్లు ఉన్నాయి. ఒక్క ఏపీలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ ఉంది. కేంద్రంలో నరేంద్ర మోదీ గారు, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు గారు.. ఇద్దరూ కలిసికట్టుగా ఆంధ్ర రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళు న్నారు. విశాఖ ఉక్కును కాపాడుకున్నాం, రైల్వే జోన్ ను ఏర్పాటుచేసుకున్నాం, ఆగిపోయిన అమరావతి పనులు తిరిగి ప్రారంభించాం. ఐదేళ్లలో పోలవరం పనులు కూడా పూర్తిచేసి గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తీసుకెళ్తాం.

### కేంద్ర సహకారం వల్ల గూగుల్ సిటీ రాష్ట్రానికి వచ్చింది

కేంద్ర సహకారంతో కొప్పర్తి నోడ్, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్, ఎన్టీపీసీ గ్రీన్ ప్రాజెక్ట్, నక్కపల్లి ఫార్మాసిటీ.. ఇలా అనేక కార్యక్రమాలు మనం చేయగలుగుతున్నాం. వాస్తవంగా గూగుల్ సిటీ కూడా మనకు వచ్చిందంటే దానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వ సహకారం. గూగుల్ ను ఏపీకి రావాలని నేను కోరినప్పుడు కేంద్రంలో కొన్ని చట్టాల్లో సవరణలు చేయాలని చెప్పారు. అప్పుడు ముఖ్యమంత్రి గారు ప్రధానితో మాట్లాడారు. అప్పుడు ప్రధాని స్వయంగా ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గారితో మాట్లాడి చట్టాలను సవరించే పరిస్థితి. ఆర్సెల్లర్ మిట్టల్ ప్రాజెక్ట్ విషయంలోనూ ఇదేవిధంగా జరిగింది. ఒక్క జూమ్ కాల్ ద్వారా దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ అనకాపల్లికి వచ్చింది. మరోవైపు నాకు సోదర సమానుడైన పవనన్న. ఒక క్లారిటీతో కలిసికట్టుగా ముందుకు వెళ్దామని చెప్పారు. పొత్తు ఉన్నప్పుడు చిన్న, చిన్న సమస్యలు ఉంటాయి. వచ్చే 15 ఏళ్ల పాటు కలిసికట్టుగా ఏపీని ముందుకు తీసుకెళ్దామని పదేపదే చెబుతున్నారు. అన్ని రంగాల్లో ఆంధ్ర రాష్ట్రం నెం.1గా ఉండాలనేదే ఏకైక అజెండా. మళ్లీ తెలుగువారు గర్వంగా తలెత్తుకునే పరిస్థితి రావాలి. గత ఐదేళ్లు మనం తలదించుకుని బతికిన పరిస్థితి. పీపీఏలను రద్దు చేశారు. అనేక ప్రాజెక్టులను రద్దు చేశారు. దానివల్ల ఏపీతో పాటు దేశం కూడా తీవ్రంగా నష్టపోయింది. అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలనే లక్ష్యంతో పవనన్న, చంద్రబాబు గారు కలిసికట్టుగా పరిపాలిస్తున్నారు. రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.

### ఆంధ్ర రాష్ట్రం కోసం ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి

మీరు మీ కంపెనీల్లో బ్రాండ్ అంబాసిడర్స్ కావాలని ఇక్కడున్న వారిని కోరుతున్నా. ఆంధ్ర రాష్ట్రం గురించి మాట్లాడండి. మీరు మాట్లాడితే మార్కెటింగ్ ఈజీ నాకన్నా. ఏదైనా కంపెనీ దేశంలో పెట్టుబడులు పెట్టాలనుకున్నప్పుడు మాకు తెలియజేయండి. ఆ డీల్ క్లోజ్ చేసే బాధ్యత మేం తీసుకుంటాం. గడచిన ఐదేళ్లు మీరు మాతో కలిసి పోరాడారు. మనం మన రాష్ట్రాన్ని కాపాడుకున్నాం. ఇప్పుడు కలిసికట్టుగా మన రాష్ట్రాన్ని మనం పునర్ నిర్మాణం చేయాలి. ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దే లక్ష్యంలో మీరందరూ భాగస్వామ్యం కావాలి. అద్భుతమైన అవకాశాలు ఉంటాయి. ఏదీ అంత సులభం కాదు. నా జీవిత ప్రయాణం చూస్తే మీకు అర్థమై ఉంటుంది. కష్టపడదాం. ఒక ఫోకస్ తో పనిచేద్దాం. ఎదురుదెబ్బలు తగిలినా నిలబడదాం. మన రాష్ట్రాన్ని మనం నిర్మించుకుందాం.

### గూగుల్ ఎంత ముఖ్యమో ఎంఎస్ఎంఈలు కూడా అంతే ముఖ్యం

నాకు గూగుల్ ఎంత ముఖ్యమో ఎంఎస్ఎంఈలు కూడా అంతే ముఖ్యం. ఏపీఎన్ఆర్టీలో మీకు మద్దతుగా ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేస్తాం. దానిని ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డుకు లింకప్ చేస్తాం. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పిస్తే నేను మీకు అండగా నిలబడతా. ఒక్కసారి ఏపీలో పెట్టుబడులు పెడితే అది మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్. ఆస్ట్రేలియా లో సుమారు 75 వేల మంది తెలుగు వాళ్లు ఉన్నారు. న్యూజిలాండ్ లో 25 వేల మంది తెలుగు వాళ్లు ఉన్నారు. 21 వేల మంది తెలుగు విద్యార్థులు ఆస్ట్రేలియాలో చదువుకుంటున్నారు. మీకు ఏపీ ఎన్ఆర్ టీ ఎప్పుడూ అండగా నిలబడుతుంది. ఓంక్యాప్ ద్వారా లక్ష మందికి విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ రోజు మీ ముందు ఉన్నానంటే కారణం ఆస్ట్రేలియా ప్రభుత్వం. ఐదేళ్ల నుంచి స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ కు రావాలని ఆహ్వానిస్తున్నారు. ఇప్పుడు అనేక యూనివర్సిటీలను కలుస్తున్నాం. అందరం కలిసకట్టుగా పనిచేస్తే చరిత్రను తిరగరాయవచ్చని అన్నారు. అనంతరం పలువురు ప్రవాసాంధ్రులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిడ్నీలో భారత కాన్సులేట్ జనరల్ డాక్టర్ ఎస్.జానకీ రామన్, ఏపీ ఎన్ఆర్ టీఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ వేమూరి రవికుమార్ తో పాటు వెంకటేష్ ఎనికేపాటి, కిషోర్ బలుసు, విజయ్ చెన్నుపాటి, నవీన్ కుమార్ నెలవల్లి, విశ్వనాథ్ దాసరి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఇండస్ట్రియల్ క్లస్టర్లలో ఆస్ట్రేలియా పెట్టుబడులకు సహకరించండి...

విశాఖపట్నం, అనంతపురం ఇండస్ట్రియల్ క్లస్టర్లలో ఆస్ట్రేలియన్ కంపెనీలు భాగస్వామ్యం వహించేలా సహకారం అందించాలని కోరారు. నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే పార్టనర్ షిప్ సమ్మిట్ %-% 2025కు ఫోరం నాయకత్వ బృందంతో కలసి హాజరుకావాల్సిందిగా మంత్రి లోకేష్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెక్ కే మాట్లాడుతూ ఆస్ట్రేలియా %-% భారత్ నడుమ ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడానికి 2012లో ఇరుదేశాల ప్రధానమంత్రుల నేతృత్వంలో ఫోరంను ప్రారంభించినట్లు చెప్పారు. ఇరుదేశాలకు చెందిన అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలు ఇందులో భాగస్వాములుగా ఉన్నట్లు తెలిపారు. ఇరుదేశాల నడుమ వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, నైపుణ్యం, వలసలపై దృష్టిసారిస్తున్నామని అన్నారు. రెండుదేశాల నడుమ %వి%48.4 బిలియన్ల వాణిజ్య భాగస్వామ్యానికి మద్దతు ఇవ్వడంతోపాటు ద్వైపాక్షిక సహకారాన్ని పెంచడానికి విధానపరమైన మద్దతును అందిస్తున్నామని చెప్పారు. విధానపరమైన సహకారాన్ని సులభతరం చేసేందుకు సీఐఐతో కలసి పనిచేస్తున్నట్లు తెలిపారు.

## పెట్టుబడులే కాదు.. పాలసీ మేకింగ్‌పైనా చర్చ

ఆరోగ్య రంగం, ఇన్నోవేషన్, ఆర్ అండీ, స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్ టెక్ లాంటి అంశాలపై సదస్సులో చర్చించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, చైన్ లింకేజ్‌తో పాటు నాణ్యమైన ఉత్పత్తుల తయారీ లాంటి అంశాలపై చర్చించాలన్నారు. లాజిస్టిక్స్ రంగంలో రహదారులు, అంతర్గత జలరవాణా, వేర్ హౌస్, కోల్డ్ స్టోరేజీలు లాంటి అంశాలతో పాటు అగ్రిటెక్, రేర్ ఎర్త్ మినరల్స్‌లో విలువ జోడింపు, స్వచ్ఛ ఆంధ్రా, సర్క్యులర్ ఎకానమీ, పీ4 లాంటి అంశాలపై కూడా చర్చించేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు.

### అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంగా భాగస్వామ్య సదస్సు

పారిశ్రామిక ప్రగతికి ప్రభుత్వ పాలసీలే కీలకం అవుతాయని, ప్రస్తుతం ఏపీలో అమలు చేస్తోన్న నూతన పారిశ్రామిక విధానాల ద్వారా గూగుల్ లాంటి దిగ్గజ ఐటీ కంపెనీలు ఏపీలో భారీ పెట్టుబడులతో ముందుకు వచ్చాయని సీఎం అన్నారు. 15 బిలియన్ డాలర్ల అతిపెద్ద పెట్టుబడితో గూగుల్ సంస్థ విశాఖలో డేటా ఏఐ హబ్ ఏర్పాటు చేస్తోందన్నారు. గూగుల్ రాకతో విశాఖ హ్యాపెనింగ్ సిటీగా మారిందన్నారు. సానుకూల విధానాలతోనే వాణిజ్యం, పరిశ్రమలు పెట్టుబడులతో ముందుకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అప్పుడే సంపద సృష్టికి ఆస్కారం కలుగుతుందని సీఎం వ్యాఖ్యానించారు. పరిశ్రమలకు అవసరమైన మానవ వనరుల నైపుణ్యం నిరంతర ప్రక్రియగా ముందుకుసాగాలని అన్నారు. మానవ వనరులే మనకు ఉన్న అతిపెద్ద మూలధనం అని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. వీటన్నిటిపైనా భాగస్వామ్య సదస్సులో చర్చ జరగాలని సీఎం పేర్కొన్నారు. విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు హాజరయ్యే వారికి హోం స్టేలో వసతి కల్పించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. దేశ విదేశీ కంపెనీల ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సీఎంలు, మంత్రులను, నిపుణులను కూడా ఈ సదస్సుకు ఆహ్వానించాలని సీఎం స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో ఉన్న విశ్వవిద్యాలయాలు, ప్రముఖ విద్యా సంస్థలు కూడా హాజరయ్యేలా చూడాలని అన్నారు. దేశ ప్రయోజనాలు ఆశించి అంతర్జాతీయస్థాయి కార్యక్రమంగా ఈ భాగస్వామ్య సదస్సును ఏపీ నిర్వహిస్తుందని సీఎం స్పష్టం చేశారు. సదస్సులో చర్చించాల్సిన వివిధ అంశాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ లాంటి కార్యక్రమాలు కూడా అనుసంధానించాలని ముఖ్యమంత్రి అన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఏఐ తరహాలో ఏపీ టూ ఏఐ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం సూచించారు. భాగస్వామ్య సదస్సులో ఏపీలో వనరులు, పెట్టుబడి అవకాశాలను వివరించేలా ప్రజంటేషన్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎకనామిక్ కారిడార్లు, పారిశ్రామిక క్లస్టర్లు, అమరావతి బ్లూ గ్రీన్ కేపిటల్, వాటర్ సెక్యూరిటీ, ఫ్యూచరిస్టిక్ వర్క్ ఫోర్స్, సుపరిపాలనలో టెక్నాలజీ అనుసంధానం లాంటి అంశాలను ప్రస్తావించాలని పేర్కొన్నారు. 21వ శతాబ్దం భారత్‌దే అన్న విధానంలో ప్రజంటేషన్ ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

## రాష్ట్ర ప్రజానీకానికి దీపావళి శుభాకాంక్షలు

ఈ ప్రభుత్వానికి ధ్యేయమని, ప్రతి నిర్ణయం ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. రైతులు, యువత, మహిళలు, వృద్ధులు, ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చూపుతున్న నాయకత్వం వల్ల రాష్ట్రం మళ్లీ అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోంది. సాంకేతికత, విద్య, వ్యవసాయం, పరిశ్రమ, ప్రతి రంగంలో ఆవిష్కరణలతో ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు లభిస్తున్నాయని అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజల విశ్వాసం కూటమి ప్రభుత్వానికి బలమని, ప్రతి ఒక్కరి ఇంట్లో దీపాలు వెలిగేలా ఆర్థికాభివృద్ధి, అవకాశాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులా మారాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో నిండిపోవాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నానని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

## నయా నరకాసురుల'ను ప్రజలు ఓడించారు

ఒక పరమార్థం ఉంది. మనకు జీవన శైలిని నేర్పుతుంది. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటాం. దీపావళి స్ఫూర్తితో నయా నరకాసురులను ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలందరూ కలసి ఓడించారు. ఈ నరకాసురులు మారీచుల్లాంటివారు. రూపాలు మార్చుకొంటూ వస్తారు. తమను ఓడించారనే అక్కసుతో.. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, అశాంతి రేకెత్తించే కుట్రలకు దిగుతున్నారు. కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండి.. ఇలాంటి నయా నరకాసురులకు, వారి అనుచర గణానికి ఎప్పటికప్పుడు గుణపాఠం చెప్పాలి. ఆడపడుచులు సత్యభామ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి. ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# పల్లెల్లో సమగ్రాభివృద్ధి గ్రామాలు కళకళలాడుతున్నాయి


## పెదపళ్ళ, పినపళ్ళ గ్రామాల్లో రూ.1.07 కోట్ల పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు

**ఆలమూరు, అక్టోబర్ 19 ( తెలుగు రాష్ట్రం):**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పల్లెల్లో సమగ్రాభివృద్ధి రాష్ట్రంజరుగుతోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ఆదివారం ఆలమూరు మండలంలోని పెదపళ్ళ, పినపళ్ళ గ్రామాల్లో రూ.1.07 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులను ఆయన కొత్తపేట జనసేన ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ం "గ్రామాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని మహాత్మా గాంధీ అన్న మాటను ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆచరణలో చూపిస్తోంది. పల్లెల్లో సమగ్రాభివృద్ధి సాధ్యమవుతోంది. ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా దూసుకెళ్తోంది" అని అన్నారు. తదుపరి కార్యక్రమంలో 17 మంది మహిళలకు ఇళ్ల స్థలాల పట్టాలను పసుపు కుంకుమలతో అందజేశారు.

**ప్రారంభించిన అభివృద్ధి పనులు:**

పినపళ్ళలో మండల పరిషత్ నిధులతో రూ.10 లక్షల వ్యయంతో సీసీ రహదారి నిర్మాణం



పెదపళ్ళలో ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.35 లక్షలు, గ్రామపంచాయతీ నిధులు రూ.5 లక్షలతో గ్రామ సచివాలయ నూతన భవనం నిర్మాణం

మండల పరిషత్ నిధులు రూ.5 లక్షలతో పంచాయతీ గ్రౌండ్, సంతమార్కెట్ స్థల లెవెలింగ్

మండల పరిషత్ నిధులు రూ.15 లక్షలతో పెదపళ్ళ%-%పినపళ్ళ లింక్ గ్రావెల్ రోడ్ నిర్మాణం

ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.17 లక్షలతో పల్లె పండుగ సీసీ రోడ్లు

సర్వ శిక్ష అభియాన్ నిధులు రూ.10 లక్షలతో ఎస్సీ ఏరియాలో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం

పంచాయతీ నిధులు రూ.5 లక్షలతో ఓసీ, బీసీ ఏరియాలో సీసీ డ్రెయిన్ నిర్మాణం

మండల పరిషత్ నిధులు రూ.5 లక్షలతో మహిళా మండలి వీధిలో అండర్‌గ్రౌండ్ డ్రెయిన్ నిర్మాణం



ఈ కార్యక్రమంలో ఈదల సత్తిబాబు, సంగీత సుభాష్, దొడ్డ సుబ్బారావు, వంకపట్ల లక్ష్మణరావు, తోరాటి వెంకటేశ్వరరావు, జే. భాస్కరరావు, వంటిపల్లి సతీష్, వంటిపల్లి పాపారావు, సలాది నాగేశ్వరరావు, తాళ సాయిబాబు, సాది సత్యనారాయణ, ఎంపీడీవో రాజు తదితర ప్రభుత్వ అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతల కులరాజకీయం ప్రవర్తనపై

# గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మండిపాటు




**కోనసీమ, అక్టోబర్ 19 ( తెలుగు రాష్ట్రం ):**

రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి సంఘటనను కులాలకు అంటగట్టి కుల వైషమ్యాలను రెచ్చగొట్టడం వైసీపీ నేతలకు నిత్యదినచర్యగా మారిందని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మిద్దే ఆదినారాయణ విమర్శించారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడుతూ, అభివృద్ధి పథకాలతో ముందుకు సాగుతున్న ప్రభుత్వాన్ని, కూటమి పార్టీలను అసత్య ప్రచారాలతో దారితప్పించాలనే ప్రయత్నం వైసీపీ నేతలు చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్ పథకాలు చూసి వైసీపీ నేతలు బెంబేలెత్తిపోయి, కులాల కుంపట్లను రాజేయడం ద్వారా ప్రజల్లో విద్వేషాలు రేపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. విశాఖపట్నంలో ప్రపంచ స్థాయి రెండవ గూగుల్ డేటా సెంటర్ స్థాపన రాష్ట్ర గౌరవాన్ని దేశవ్యాప్తంగా పెంచుతుందని, ఇది భవిష్యత్తు టెక్నాలజీ అభివృద్ధికి, పెట్టుబడులకు, యువత ఉపాధికి దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ం జీఎస్టీ ప్రయోజనాల విస్తరణ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, నిరుద్యోగ యువతకు డీఎస్సీ నోటిఫికేషన్లు, రహదారుల పునర్నిర్మాణం, మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్య మెరుగుదల, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి పథకాలు ప్రజల్లో ఆదరణ పొందుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజా ప్రభుత్వంలో ప్రజా భాగస్వామ్యాన్ని పెంచుతూ పేదరిక నిర్మూలన వైపు ప్రభుత్వం కృషి చేస్తుంటే, వైసీపీ నేతలు మాత్రం ప్రజల దృష్టిని మళ్లించేందుకు విద్వేషాలను రెచ్చగొడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు, ప్రభుత్వ ఆసుపత్రి సలహా కమిటీ సభ్యులు కంఠంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి, కొత్తపేట మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కదలి భీమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ దశలోనే నిలిచిన చింతపల్లి తహశీల్దార్ కార్యాలయం

- **అధికారుల నిర్లక్ష్యంతో నాటి ఎమ్మెల్యే సంకల్పం వృథా...?**
- **ఏడేళ్లు గడిచినా భవనం రూపం దాల్చలేదు%-%ప్రజల్లో ఆవేదన.**
- **2018లో రూ.90 లక్షలతో శంకుస్థాపన.**
- **గుత్తేదారుడి మరణంతో నిలిచిపోయిన పనులు.**
- **పునాదుల దశలోనే ఏడేళ్లు గడిచిన తహశీల్దార్ కార్యాలయం.**
- **వర్షాకాలంలో రికార్డులు రక్షించుకోవడంలో సిబ్బందికి ఇబ్బందులు.**
- **ప్రజల పనులకోసం తాత్కాలిక భవనంలోనే కార్యాచరణ.**
- **స్మారకశిలా ఫలకం మాత్రం ఇప్పటికీ ఆ సంకల్పాన్ని గుర్తుచేస్తూనే ఉంది.**
- **ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి.**



**చింతపల్లి, అక్టోబర్ 19 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి తహశీల్దార్ కార్యాలయం నిర్మాణం ఏడు సంవత్సరాలుగా నిలిచిపోయింది. 2018లో అప్పటి పాడేరు నియోజకవర్గ శాసనసభ్యురాలు గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో సుమారు రూ. 90 లక్షల వ్యయంతో ఈ కార్యాలయం నిర్మించేందుకు శంకుస్థాపన జరిగింది. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఆధునిక సౌకర్యాలతో, రికార్డులు సురక్షితంగా భద్రపరచుకునే విధంగా భవనాన్ని నిర్మించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికలు వేసింది. అయితే ఆ కల సాకారమవకుండానే ఆగిపోయింది. భవనం నిర్మాణ బాధ్యతలు తీసుకున్న గుత్తేదారుడు పునాదుల దశ వరకు మాత్రమే పనులు పూర్తి చేసి ఆపై పనులు నిలిపివేశాడు. అనంతరం మూడేళ్ల పాటు ప్రాజెక్టు కదలిక లేకుండాపోయింది. ఈలోగా కరోనా మహమ్మారి విజృంభించడంతో, ఆ గుత్తేదారుడు ఆ వ్యాధి బారిన పడి మరణించాడని సమాచారం. దాంతో నిర్మాణ పనులు పూర్తిగా ఆగిపోయాయి. చింతపల్లి తహశీల్దార్ కార్యాలయ భవనం ఇప్పటికీ పునాదుల దశలోనే నిలిచి ఉంది. ప్రస్తుతం కార్యాలయం తాత్కాలిక భవనంలో కొనసాగుతోంది. వర్షాకాలంలో ఆ ప్రాంగణం జలమయం అవుతుండటంతో, రికార్డులు తడవకుండా కాపాడుకోవడంలో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల పనులకోసం వచ్చే వారు కూడా చిత్తడిలో నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఏడేళ్లు గడిచినా పునాదులు తప్ప మరే అభివృద్ధి లేదు. అధికారులు కాస్త చొరవ చూపితే ఈ ప్రాంత ప్రజలకు శాశ్వత సౌకర్యం లభిస్తుందని పేర్కొన్నారు. 2018లో జరిగిన శంకుస్థాపనకు గుర్తుగా ఏర్పాటు చేసిన శిలాఫలకం మాత్రం ఈ రోజుకీ ఆ సంకల్పాన్ని గుర్తుచేస్తూ వెలిగిపోతోంది. కానీ ఆ సంకల్పం వృథా కాకుండా చూడటం ప్రభుత్వం మరియు రెవెన్యూ అధికారుల బాధ్యతగా ప్రజలు సూచిస్తున్నారు. చింతపల్లిలో తహశీల్దార్ కార్యాలయ నిర్మాణం కల ఇప్పటికీ సాకారం కాని స్వప్నంగానే మిగిలిపోయింది.




## డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజలకు

# దీపావళి పండుగ శుభాకాంక్షలు

### జిల్లా ఎస్పీ శ్రీ రాహుల్ మీనా ఐపిఎస్

**అమలాపురం అక్టోబర్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ప్రమాదాలకు తావులేని ప్రశాంతమైన వాతావరణం మధ్యలో కుటుంబ సభ్యులందరి సమక్షంలో ఆనందభరితంగా ఈ దీపావళి పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ రాహుల్ మీనా ఐపీఎస్ గారు డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఆనందాలను, సంతోషాలను, కొత్త కాంతులను తీసుకురావాలని, అలాగే దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకోవాలని తెలిపారు. చిన్న పిల్లలతో టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్త వహిస్తూ, తల్లిదండ్రులు లేదా పెద్ద వారి పర్యవేక్షణలో వారు ఉండేలా చూడాలని తెలిపారు. అధిక శబ్దం కలిగిన బాణసంచాను కాల్చే సమయంలో తోటి వారికి ఇబ్బంది కలగకుండా బంధుమిత్రులు, కుటుంబ సభ్యులందరూ కలిసి ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు. ఎటువంటి అగ్ని ప్రమాదాలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, విధి నిర్వహణలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు బాధ్యత నిర్వహించాలని సూచించారు. అనధికారికంగా బాణ సంచా నిల్వలు కలిగి ఉండటం వలన ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉంది. కనుక అలాంటి సమాచారం ఎవరికైనా తెలిస్తే వెంటనే సమీప పోలీసు వారికి సమాచారం అందించాలని అన్నారు. మందు గుండు సామాను, బాణసంచా విక్రయ కేంద్రాల వద్ద తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ పద్ధతులను అవలంబించాలని, దుకాణ యజమానులు నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. ప్రతి ఒక్కరం బాధ్యతగా వ్యవహరిస్తేనే ప్రమాదాలను నివారించవచ్చు. ప్రమాదాలు లేని దీపావళి జరుపుకోవడానికి ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి తెలియజేశారు

## చింతాల కమల్ లింగేష్‌ను అభినందించిన ఎమ్మెల్యే అయితాబత్తుల

**అమలాపురం అక్టోబర్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కరాటే లో పతకం సాధించిన శ్రీశైలం మాజీ ట్రస్టీ చింతా శంకర మూర్తి మనమడు చింతా కమల్ లింగేశ్ ను అభినందించిన అమలాపురం శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు , ఈ సందర్భంగా నూలు చిలప దండ వేసి ,,దీపావళి,, శుభాకాంక్షలు తెలిపిన శంకర మూర్తి, చేనేత సమస్యలు పరిష్కరించాలని కోరిన శంకరమూర్తి స్పందించన ఎమ్మెల్యే ఆనందరావు చంద్రబాబు గారి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు



## భట్నవిల్లి గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే అయితాబత్తుల కృషి

**అమలాపురం రూరల్ అక్టోబర్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**





అమలాపురం రూరల్ మండలం భట్నవిల్లి గ్రామంలో గ్రామ కమిటి అధ్యక్షుడు మండలిక సుబ్రహ్మణ్యం శర్మ ప్రధాన కార్యదర్శి నామాడి తారక్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయటం జరిగింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత నియోజక వర్గానికి ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించడం అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. అలాగే హైటెక్ కాలనికి సంభందింది 22 లక్షల రూపాయలు రోడ్లు వేయడానికి ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు కృషి చేసారని త్వరలోనే ఇందిరమ్మ కాలానికి సంభందించి పట్టాలు మరియు మంచి నీటి కుళాయిలు ఏర్పాటు రోడ్లు కూడా వేయడం జరుగుతుంది అని వివరించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐ టీడీపీ కార్యదర్శి కాట్రు శ్రీనుబాబు, నేదునూరి బాలయ్య, పుణ్యమంతుల రమేష్,కటికిదల వెంకట్రావు,మెట్టి ప్రసాద్, తోత్తరముడి సత్యనారాయణ, నామాడి శివ ప్రసాద్,ఇళ్ల రాంబాబు,కాట్రు వెంకటేశ్వరావు,పెదపూడి వెంకట్రావు,జల్లి బాబ్జి,చిల్లె ముక్తేశ్వరావు,గోపి ఆదినారాయణ, పండు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి పండుగ పర్వదిన సందర్భంగా కోనసీమ జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాం క్షలు తెలిపిన... జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

**అమలాపురం రూరల్ అక్టోబర్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



దీపావళి దివ్య కాంతులు అందరికీ శాంతి, శ్రేయస్సు మరియు ఆనందాన్ని తేవాలని ఆకాంక్షించారు. దీపావళి పండుగ చీకటి పై కాంతి, చెడుపై మంచి మరియు అజ్ఞానంపై జ్ఞానం సాధిం చిన విజయానికి సంకేతం గా నిలుస్తుందన్నారు జీవిత మంటేనే చీకటివెలుగుల సమాహారమని, దీపావళి నేర్పేపాఠం ఇదేనన్నారు. ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని వెలుగుల పం డుగ జిల్లా ప్రజల జీవితాల్లో వేల కాంతులు నింపాలని అభిలాషించారు.దీపావళి వెలుగులు చీకటి ఆలోచన లను నాశనం చేసి, సమా జంలోని చెడును నిర్మూ లిస్తూ, ఒకరికొకరు సహా యం చేసుకునే శక్తిని ఇంకా ఉత్సాహాన్ని ఇస్తాయన్నా రు.ఇలాంటి పండుగలు శాంతి, సౌభ్రాతృత్వం, సోదరభావం మరియు మత సామరస్యంతో నిం డిన సమాజాన్ని నిర్మించడా నికి ఎంతో స్ఫూర్తిదాయకం గా నిలుస్తాయన్నారు.దీప కాంతులతో శోభాయ మానంగా సంప్రదాయ బద్ధంగా నిర్వహించుకొనే పండగన్నారు.భారత దేశం లో చేసుకొనే ప్రతీ పండగకీ ఒక పరమార్థం ఉందని మనకు జీవన శైలిని నేర్పు తుందన్నారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటామన్నా రు.ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్ర త్తలు తీసుకొని దీపావళిని పర్యావరణహితంగా సంతో షంగా జరుపుకోవాలని మ రొక్కసారి కోనసీమ జిల్లా ప్రజానీకానికి జిల్లా కలెక్టర్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# అందరికీ దీపావళి శుభాకాంక్షలు

## టపాసాలు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు వహించండి, పర్యావరణాన్ని కాపాడండి, భూమిపై కాలుష్యాన్ని తగ్గిద్దాం

### ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం అక్టోబర్ 19:(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అమలాపురం నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి ప్రదాత స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు ఒక్కరోజు ముందుగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళికి ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలని ఎమ్మెల్యే ఆనందరావు ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా.. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా,దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతీ ఇంటా ఆనందాలను, సిరులను కురిపించాలని ఎమ్మెల్యే అయితాబత్తుల కోరుకున్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలగాలని, ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని శాసనసభ్యులు ఆనందరావు అభిలషించారు. మనలో నీ అజ్ఞా నాందకారాన్ని తొలగించి, జ్ఞాన దీపాలు వెలిగించేదే దీపావళి.. ఈ దీపావళి పర్వదినాన ఆయురారోగ్య ఐశ్వర్యాలతో తులతూగాలి అని కోరుతూ అదేవిధంగా మన అమలాపురం నియోజకవర్గం ప్రజానికం సుభిక్షంగా ఉండాలని మనసారా కోరుకుంటూ అమలాపురం నియోజకవర్గం తో పాటు .. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజలందరికీ ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. .ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్ర త్తలు తీసుకొని దీపావళిని పర్యావరణహితంగా సంతోషంగా జరుపుకోవాలని మ రొక్కసారి బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజానీకానికి శాసనసభ్యులు ఆనందరావు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు.

**తిరుపతి అక్టోబర్ 19:(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



తిరుపతి నగర ప్రజలకు, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బందికి కమిషనర్ ఎన్. మౌర్య దీపావళి శుభాకాంక్షలు తెలియజేసారు. చెడుపై మంచి సాధించిన విజయానికి దీపావళి పండుగ ప్రతీకని, దీపావళి పండుగ ప్రజలందరి జీవితాలలో వెలుగులు, సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. పండగ వేళలో బాణాసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పర్యావరణహిత టపాసులు వినియోగించాలని కమిషనర్ ఎన్.మౌర్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఎన్ఎస్ఆర్ కాలనీ వద్ద రైల్వే అండర్ పాస్ ఏర్పాటు చేయాలి -ఎంపీ గురుమూర్తికి వినతి



**నాయుడుపేట, అక్టోబర్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

నాయుడుపేట పట్టణంలోని ఎన్ఎస్ఆర్ కాలనీ వద్ద రైల్వే అండర్ పాస్ ఏర్పాటు చేయాలని ఆ కాలనీవాసులు ఎంపీ గురుమూర్తిని కలిసి వినతి పత్రం అందజేశారు. నాయుడుపేట పట్టణంలోని ఎన్ఎస్ఆర్ కాలనీ, విన్నమాల గిరిజన కాలనీ వద్ద రైల్వే గేటు మరమ్మత్తుల పనులతో రైల్వే అధికారులు స్థానిక దళిత ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని కలెక్టర్ కు వివరించారు.తమ ప్రాంతంలో రైల్వే గేటు మూసివేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలియజేశారు.తమ సమస్యను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. సానుకూలంగా కలెక్టర్ స్పందించి వెంటనే డివిజనల్ రైల్వే మేనేజర్ కి ఫోన్ చేసి ఈ సమస్యని త్వరగా పరిష్కరించాలని తెలియజేశారు. అదేవిధంగా త్వరలో రైల్వే శాఖ ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తడుకు చందు, గోవిందు శ్రీనివాస్, జడ వెంకటేష్ , కప్పల మునుస్వామి, పచ్చికాయల వెంకటేష్, వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దేవాలయానికి

# రూ. 25 వేలు ఆర్థిక సాయం

### అందజేసిన బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 19 (తెలుగురాష్ట్రం విలేకరి):**

శ్రీ శ్రీ పుంతలో ముసలమ్మ అమ్మవారి దేవాలయానికి ప్రభుత్వ విప్, శాసనసభ్యులు, బొలిశెట్టి శ్రీనివాస్ ఆదివారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కొవ్వూరు నియోజకవర్గంలోని మద్దూరు లంక గ్రామ దేవత శ్రీ శ్రీ పుంతలో ముసలమ్మ అమ్మవారికి నూతన ఆలయాన్ని నిర్మిస్తున్నారు. దీనిలోభాగంగా ఆలయ కమిటీ సభ్యులు స్థానిక క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ని కలిసి వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ తన సొంత నిధులు 25,000 రూపాయలు ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని దేవాలయం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బొలిశెట్టి దుర్గారావు, ఆకుల వీర్రాజు, సేలం విజయ్, ఎర్రంశెట్టి సూరిబాబు పాల్గొన్నారు.

## పార్టీ జెండాలను విడిచి

# ఆదివాసి హక్కులను కాపాడుకోవాలి

### నాయకపోడు జిల్లా అధ్యక్షులు చిక్కాల బాలకృష్ణ




**వి ఆర్ పురం, అక్టోబర్ 19 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

రేఖపల్లి గ్రామంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం వద్ద సమావేశ ప్రాంగణం నందు ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ నిరుద్యోగులు సంఘం ఆధ్వర్యంలో " సమన్వయ" సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆదివాసీ నాయకులు అల్లూరి జిల్లా అధ్యక్షులు చిక్కాల బాలకృష్ణ పాల్గొని మాట్లాడుతూ ఆదివాసుల అంత పార్టీ జెండాలు పక్కన పెట్టి 1/70 చట్టం, అటవీ హక్కుల చట్టం, పీసా చట్టం, జీవో నంబర్ 3 తదితర చట్టాలను పటిష్టంగా అమలు చెయ్యాలన్నారు. ఆదివాసీ హక్కులు, చట్టాలు, నిరుద్యోగ సమస్యలు పై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకపోడు సంఘం నాయకులు వెటకాని మల్లయ్య, వీర్ల శ్రీనివాసరావు, పిసా అధ్యక్షులు సారా పాండు రాజు, ఆదివాసీ జేఏసీ, గిరిజన సంఘం, కొండరెడ్ల సంఘం, నాయకులు నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు

# వరంలాంటిది..



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 19 (తెలుగురాష్ట్రం విలేకరి):**

ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరంలాంటిదని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ భవన నిర్మాణ, ఇతర నిర్మాణాల కార్మికుల సంక్షేమ బోర్డ్ చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) తెలిపారు. స్థానిక తెదేపా కార్యాలయంలో ఆయన ఎనిమిది మంది లబ్ధిదారులకు రూ తొమ్మిది లక్షల 53వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ అందని పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ఈ ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. నియోజక అభివృద్ధికి సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యకర్తలకు ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా వారికి పార్టీతో పాటు తాను అండగా నిలబడతానని భరోషానిచ్చారు. చికిత్స తీసుకున్న పేదలు సరైన బిల్లులతో తెలుగుదేశం పార్టీ ఆఫీసును సంప్రదిస్తే వారికి సీఎం సహాయ నిధి నుంచి సాయం అందేలా కృషి చేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో పరిమి రవికుమార్, కిలపర్తి వెంకట్రావు, టైలర్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, గురుజు సూరిబాబు, పరమి సురేష్, ఎరుబండి సతీష్, ముప్పిడి రమేష్, దాట్ల జగన్నాథరాజు, సిలి వెంకటాచలం, శ్రీరాముల విజయలక్ష్మి, మొండెం లీల తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పని గంటలను

# వెంటనే తగ్గించాలి



**తాడేపల్లిగూడెం, అక్టోబర్19 (తెలుగురాష్ట్రం విలేకరి):**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పనిగంటలను వెంటనే తగ్గించాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. తాడేపల్లిగూడెం తాలూకా రైల్వే గూడ్స్ షెడ్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం స్థానిక రైల్వే గూడ్స్ షెడ్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు సత్తి కోదండ రామిరెడ్డి, చిర్ల పుల్లారెడ్డి మాట్లాడుతూ 1886లో బ్రిటిష్ వారి హయాంలో 8 గంటల పని దినం కోసం ఎంతోమంది కార్మికుల బలిదానంతో ఏర్పడిన హక్కులను, రాయితీలను కూటమీ ప్రభుత్వం కాలరాస్తుందని దుయ్యబట్టారు. ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల్లోయజమానులుకు అనుకూలంగా ఎనిమిది గంటల పని దినాన్ని 13 గంటలకు పెంచుతూ చట్టం చేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. పగటిపూట మహిళలకు రక్షణ లేని ఈ వ్యవస్థలో రాత్రిపూట కూడా మహిళలను పని చేయించుకోవచ్చని చట్టం చేయడం మహిళ లోకాన్ని అవమానపరిచినట్టుగా ఉందన్నారు. గత 20 సంవత్సరాల నుంచి కార్మికులకు కనీస వేతనాల జీవో ఈ రోజుకు కూడా అమలు చేయలేదన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కూడా యజమానులుకు అనుకూలంగా 44 కార్మిక చట్టాలను నాలుగు కొడ్లుగా విభించి కార్మికులను కట్టు బానిసలుగా చేసే విధానాన్ని కూటమి ప్రభుత్వం చట్టం చేయడం చాలా దుర్మార్గమని తెలిపారు. ఈ విధానాలను వ్యతిరేకించడం కోసం ఈ నెల 28 29 తేదీల్లో జిల్లా మహాసభ జరుగుతుందని, ఆ సభలో తీర్మానాలను రూపొందించి ప్రజాక్షేత్రం లో ప్రభుత్వాలను ఎండగట్టడానికి తగిన కార్యాచరణను రూపొందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కర్రి సాయిరెడ్డి కర్రీ శ్రీనివాస్ రెడ్డి, నారాయణ అడపా ఆంజనేయులు, గాది వెంకటరావు, ఎస్వీఎస్ రెడ్డి, కృష్ణ, బుద్దాల నాని, దుర్గారెడ్డి, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో

# భట్నవల్లి అభివృద్ధి....గ్రామ కమిటీ

**అమలాపురం అక్టోబర్ 19(తెలుగురాష్ట్రం ప్రతినిధి ):**





అమలాపురం రూరల్ మండలం భట్నవిల్లి గ్రామంలో గ్రామ కమిటి అధ్యక్షుడు మండలిక సుబ్రహ్మణ్యం శర్మ ప్రధాన కార్యదర్శి నామాడి తారక్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయటం జరిగింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత నియోజక వర్గానికి ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించడం అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. అలాగే హైటెక్ కాలనికి సంభందించి 22 లక్షల రూపాయలు రోడ్లు వేయడానికి ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు కృషి చేసారని త్వరలోనే ఇందిరమ్మ కాలానికి సంభందించి పట్టాలు మరియు మంచి నీటి కుళాయిలు ఏర్పాటు రోడ్లు కూడా వేయడం జరుగుతుంది అని వివరించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐ టీడీపీ కార్యదర్శి కాట్రు శ్రీనుబాబు, నేదునూరి బాలయ్య, పుణ్యమంతుల రమేష్,కటికిదల వెంకట్రావు,మెట్టి ప్రసాద్, తోత్తరముడి సత్యనారాయణ, నామాడి శివ ప్రసాద్,ఇళ్ల రాంబాబు,కాట్రు వెంకటేశ్వరావు,పెదపూడి వెంకట్రావు,జల్లి బాబ్జి,చిల్లె ముక్తేశ్వరావు,గోపి ఆదినారాయణ, పండు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# నీటి విపత్తులపై అవగాహన సదస్సు

## పోచవరం టూరిజం బోటు పాయింట్ వద్ద బోట్ యాజమాన్యానికి అవగాహన కార్యక్రమం

**వి.ఆర్. పురం, అక్టోబర్ 19 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

గోదావరి నీటిలో సంభవించే ప్రమాదాలను ముందుగానే గుర్తించి ప్రమాదానికి గురైన వ్యక్తులను సురక్షితంగా ఉంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ప్రాజెక్టు అధికారి, ఐటిడిఎ చింతూరు, సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ వారి ఆదేశాల మేరకు పోచవరం టూరిజం బోటింగ్ పాయింట్ వద్ద ఈ రోజు విపత్తు నిర్వహణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వి.ఆర్. పురం తహసీల్దారు వై. సరస్వతి ఆధ్వర్యంలో ఎస్డిఆర్ఎఫ్ బృందం ఆర్.ఐ. రాము నాయకత్వంలో 34 మంది సిబ్బంది పాల్గొని నిర్వహించారు. బోటు యజమానులు, సిబ్బందికి నీటిలో ప్రమాదం సంభవించినప్పుడు ఎలా స్పందించాలి, ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కోల్పోకుండా ఎలా రక్షించుకోవాలో ప్రత్యక్షంగా శిక్షణ ఇచ్చారు.వాటర్ సేఫ్టీ, ఎమర్జెన్సీ రెస్క్యూ, ఫస్ట్ ఎయిడ్, సహాయ సూచనలు, స్థానిక అధికారుల మధ్య సమన్వయం వంటి అంశాలపై సడలింపుల్లా అవగాహన కల్పించారు. బోటు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని ప్రాక్టికల్‌ల ద్వారా అవసరమైన నైపుణ్యాలను అభ్యసించారు.ఈ విపత్తు అవగాహన శిక్షణ కార్యక్రమం ద్వారా ప్రాంత ప్రజల్లో భద్రతపై నమ్మకం పెంపొందిందని అధికార వర్గాలు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దారు వై. సరస్వతి, ఎస్ఐ వి.ఆర్. పురం ఎస్సై సంతోష్‌కుమార్, ఎస్డిఆర్ఎఫ్ ఆర్.ఐ. రాము, ఇరిగేషన్ ఏఈ ఎం. రామకృష్ణ, ఎంఆర్ఐ ఎం. రామకృష్ణ, వీఆర్వో జీ. రామిరెడ్డి బోటు యజమానులు ఎం. సత్తిబాబు, సూర్యప్రకాశ్ రావు, ఎం. పెరుమాళ్, కొమ్మని మోహన్ రావు, వి. మంగిరెడ్డి, రాజా, కె. బాబు బోట్ సిబ్బంది, ఎస్డిఆర్ఎఫ్ బృందం తదితరులు














తెలుగురాష్ట్రం దినపత్రిక

ఉభయ గోదావరి

https://epaper.teluguraastram.com

అమలాపురం
అక్టోబర్ 20,
సోమవారం 2025



# ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఓట్లను పవన్ కళ్యాణ్ దొంగిలించారు..

- పార్లమెంట్ ఓట్లను మోదీ దొంగిలించారు . ఈ వి ఎమ్ లను మాయ చేయటం మోదీ సర్కార్ కే సాధ్యం .
- ఆంధ్రులను ఏలా మోసం చేయాలో తక్కువ సమయంలో అనుభవం సంపాదించిన పవన్ కళ్యాణ్..
- పవన్ కళ్యాణ్ అభిమాను ల్లో వున్న చిత్తశుద్ధి పవన్ కళ్యాణ్ లో లేకపోయింది ..
- మేడా శ్రీనివాస్, తీవ్ర ఆరోపణ.. రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ..



**రాజమహేంద్రవరం అక్టోబర్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

నిజాయితీగా ఎన్నికల్లో గెలిచాం అని ఋజువు చేసుకోగల సత్తా పవన్ కళ్యాణ్ కు వుందా ! అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ సూటిగా ప్రశ్నించారు.. మోదీ సర్కార్ గెలుపు వెనుక అంతా ఒక రాజకోట రహస్యం దాగివుంది . ఈ వి ఎమ్,ల మాయా జాలం తోనే మూడు సార్లు మోదీ ప్రధానిగా గెలిచి కార్పొరేట్ లకు , ఆర్థిక నేరగాళ్లకు ఊడిగం చేసారు . దేశ ఆర్థిక స్థితిని హీనస్థితికి తీసుకెళ్లారు . మోదీ ప్రవేశపెట్టిన అన్ని పథకాల వెనుక ఒక రకమైన మాయాజాలం పొదిగి వుంది. అంతర్ జాతీయ కార్పొరేట్ మాఫియా తో కుట్ర పన్ని భారతదేశంలో ప్రజల ఓట్లను మోదీ దొంగిలించారు . ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి సమాజాన్ని హంపసయ్యపై పడుకోబెట్టారు . నేరగాళ్ళను ప్రోత్సహించి పార్లమెంట్ కు మకిలి పట్టించారు . మోదీ గెలుపు ఒక రహస్యం . మోదీ విద్యార్హత ఒక రహస్యం . మోదీ పాలన ఒక అబద్ధం . మోదీ సొంత ఈ వి ఎమ్ లకు భయపడి నరేంద్ర మోదీ కూటమికి జై కొట్టి దొంగలందరు పాలనను శాసిస్తున్నారు . చెప్పుకోవటానికి మాత్రమే భారతదేశంలో ప్రజాస్వామ్యం . అమలు కాబడేది మాత్రం తాలిభన్ లను మించిన పాలన అమలవుతుంది . మోదీ పాలనను సాగనంపితేనే భారత్ లో పూర్తి స్వామిక ప్రజాస్వామ్యం ప్రజలు అనుభవిస్తారని ఆయన నేరుగా తెలిపారు . ఆంధ్రప్రదేశ్ లో సైతం బారిగా ఈ వి ఎమ్ మోసాలు జరిగాయి అనటంలో సందేహం లేదు . పోలైన ఓట్లకు , లెక్కించిన ఓట్లకు సంబంధమే లేకపోయింది . అనేక గందరగోళ పరిస్థితుల్లో 2024 సాధారణ ఎన్నికలు దేశ వ్యాప్తంగా జరిగాయని, మరి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో జరిగాయి . కూటమితో కలిసి ఆంధ్రప్రదేశ్ లో పోటి చేసిన పవన్ కళ్యాణ్ 21 అసెంబ్లీ స్థానాల్లోను గెలవటం అత్యంత ఆశ్చర్య కరమైనప్పటికి పాలనా వైఫల్యం అయినప్పటికి నేర పరిశోధన బలహీనతతో నేరాలను కట్టడి చేయగల సామర్థ్యం రోజు రోజుకు నిర్వీర్యం అయిపోతుంది . ఆంధ్రప్రదేశ్ లో కూటమి సర్కార్ ఆత్మ విమర్శ చేసుకుంటే అనుభవిస్తున్న అధికారం అధికారమేనా ! నీతులు చెప్పే పవన్ కళ్యాణ్ తన గెలుపు ఎలా సాధ్యం అయ్యిందో గ్రహించలేరా ! పిఠాపురం నియోజకవర్గం మొత్తంగా పవన్ కళ్యాణ్ ను వ్యతిరేకించి నోటికొచ్చిన బండ బూతులు శాపనార్ధాలుతో వ్యతిరేకించినా వేల ఓట్లు మెజార్టీ రావటం ప్రపంచ వింతల్లో ఒకటిగా ఉంటుంది . ఇన్వెస్టిగేషన్ చేయగల దమ్మున్న ఏజెన్సీ మోదీ సర్కార్ పాలనలో వుంటే ఎన్నో ఆసక్తికర సాంకేతిక నేరాలు భహిర్గతం అవుతాయని ఆయన పేర్కొన్నారు . ఎన్నడు కని విని ఎరగని విధంగా 2024 ఎన్నికల నిర్వహణ బరి తెగింపుగా జరిగాయి . కేంద్ర ఎన్నికల సంఘం ఇతరుల నుండి వచ్చే పిర్యాదులను అస్సలు పట్టించుకో లేకుండా తీవ్రమైన అధికార దుర్వినియోగం చర్యలకు పాల్పడింది . ఆంధ్రప్రదేశ్ లో పవన్ కళ్యాణ్ జనసేన పార్టి పూర్తిగా చట్టాలను, నిబంధనలను, మోసం చేసి రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ను మాయ చేసి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందింది . 2024 సాధారణ ఎన్నికల్లో కామన్ సింబల్ కోసం ఆంధ్రప్రదేశ్ నుండి ముందుగా దరఖాస్తు చేసుకున్న ఏకైక పార్టి రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ . ఎన్నికల సంఘం అధికార దుర్వినియోగంతో మా దరఖాస్తు ను బుట్టదాఖలు చేసి పవన్ కళ్యాణ్ జనసేన పార్టి దరఖాస్తు ను పైన పెట్టించి గాజుగ్లాస్ గుర్తును అడ్డగోలుగా పొంది నప్పటికి న్యాయస్థానం ద్వారా మేము కూడా గాజుగ్లాస్ గుర్తు తోనే పోటి చేయటం జరిగింది . అయినప్పటికీ పవన్ కళ్యాణ్ జనసేన పార్టికి ఎన్నికల సంఘం మేలు చేయటానికి అధికార దుర్వినియోగంతో ఎన్నికల పూర్తి షెడ్యూల్ ముగిసిన తరువాత గాజుగ్లాస్ గుర్తుతో పార్లమెంట్ స్థానంలో ప్రచారంలో వున్నటు వంటి మా పార్టి గుర్తును చట్ట విరుద్ధంగా రద్దు చేసారు . ఇన్ని అక్రమాల్లో గెలిచాము అంటు ప్రగల్భాలు పలుకుతున్న జనసేన కు దక్కిన గుర్తింపు , గెలుపు ఎంత వరకు నిజమో చర్చకు సిద్దపడగలరా ! అని సూటిగా ప్రశ్నించారు .. అతి తక్కువ రాజకీయ అనుభవంలో ఆంధ్రులను ఎలా మోసం చేయాలో మెళుకువలు తెలుసుకున్న పవన్ కళ్యాణ్ . పవన్ కళ్యాణ్ అభిమానుల్లో ఉన్నటువంటి కమ్మిట్మెంట్ పవన్ కళ్యాణ్ లో లేదనేది నిజం కాదా ! పవన్ కళ్యాణ్ స్వప్రయోజనం కోసం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ను దోచుకుంటున్న వారికి వెన్ను దన్నుగా నిలబడటం బాదాకరం . మోదీ పార్లమెంట్ ఓటును దొంగిలించారు . ఆంధ్రప్రదేశ్ లో కూటమి సర్కార్ అసెంబ్లీ ఓటును దొంగిలించారు . ప్రజల హృదయాలను గెలవలేని పవన్ కళ్యాణ్ అడ్డ దారిలో అన్యాయంగా గెలుపుని స్వయం ప్రకటన చేసుకున్నారు . విభజన ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ నష్ట పోవటానికి పవన్ కళ్యాణ్ కారణం కాదా ! పవన్ కళ్యాణ్ ఆవేసిత ఉపన్యాసాలు చూసి కొంతమంది ఏదో మంచి చేస్తాడు అని నమ్మారు . మోదీకి సాగిల పడి రాష్ట్ర ప్రతిష్టను , అభివృద్ధిని, యువత భవిష్యత్ ను తాకట్టు పెడతారని ఊహించలేకపోయారు . పవన్ కళ్యాణ్ రాజకీయ నిజ స్వరూపం మొత్తం బట్ట బయిలు అయినప్పటికి నేటికి కొంతమంది అతగాడిని అభిమానిస్తుండటం ఆంధ్ర రాష్ట్ర దురదృష్టం కాదా ! పవన్ కళ్యాణ్ ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన తరుణం నేడు ఆయన వద్దనే వుంది . ఏ బలహీనతలు మిమ్ములను వెంటాడుతున్నాయో మాకు తెలవదు . ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ దృష్ట్యా , మీ ప్రతిష్ట మరింత దిగజారకముందే మీరు రాజకీయాల నుండి నిష్క్రమించటం మంచిదని , లేకుంటే ఆంధ్ర రాష్ట్ర ప్రజలే పవన్ కళ్యాణ్ ను భహిష్కరించే రోజులు దగ్గరలోనే వున్నాయని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ హెచ్చిరించారు ..

**సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు ..**

ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ డి వి రమణమూర్తి, లంక దుర్గా ప్రసాద్ , సిమ్మా దుర్గారావు , దుడ్డే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్ , కారుమూరి యుగంధర్ , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , బసా సోనియా , మెడిచర్ల శ్రీనివాసరావు , వల్లి శ్రీనివాసరావు , వాడపల్లి జ్యోతిష్ , కొల్లి సత్యనారాయణ, కాకర ప్రసాద్ , యర్రా బాల మురళి కృష్ణ , అడపా శేషగిరి, చల్లా సాంబశివరావు, చల్లా వంశీ , కందివలస హైమావతి , ఊరకుల నాగమణి తదితరులు పాల్గొనియున్నారు ..

# శ్రీ హాథిరామ్ బర్సి ఉత్సవం - మహా భోగ్



**ఏలూరు, అక్టోబర్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏలూరు, దొండపాడు స్వెట్ జిమ్ సెంటర్ వద్ద ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మరియు బంజారా భజరంగీ భేరి సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ హాథి రామ్ మహా భోగ్ కార్యక్రమంను ధరావతు చోక్లా నాయక్,అన్నపూర్ణ దంపతుల చేతుల మీదుగా ఘనంగా చేయడం జరిగింది. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షులు బాణావతు మోహన రావు నాయక్ మాట్లాడుతూ బంజారాల ఆధ్యాత్మిక మార్గదర్శి శ్రీ హాథి రామ్ ఏడుకొండల పైన జీవ సమాధి అయిన త్యాగ దినాన్ని బర్సి ఉత్సవంగా జరుపుకుంటూ దేశవ్యాప్తంగా అన్నీ తండాల్లో మహా భోగ్ కార్యక్రమం చేయడం బంజారాల సాంప్రదాయం అని అన్నారు. ఈ సందర్భంగా %ూ×దీూ% సంఘ జిల్లా నాయకులు భూక్యా రమేష్ నాయక్ మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామికి బాలాజీ అని నామకరణం చేయడమే కాకుండా అతనితో పాచికాలాట ఆడి దైవాన్నే ఓడించిన మహా భక్తుడు శ్రీ హాథిరామ్ అని అన్నారు. బంజారా భజరంగీ భేరి సంఘ జిల్లా నాయకులు భూక్యా నాగ రాజు నాయక్ మాట్లాడుతూ హాథి రామ్ చూపించిన ఆధ్యాత్మిక మార్గంలోనే అనాదిగా గోర్ బంజారాలు నడుస్తున్నారని, హాథిరామ్ మఠంలో గోర్ బంజారాల వారసత్వ హక్కులను తిరిగి కలిపించాలని, హాథి రామ్ మఠం పాలక మండలి నిర్వహణా బాధ్యతలు గోర్ బంజారాలకు అప్పచెప్పాలని ప్రభుత్వాన్ని కోరారు. బంజారా భజరంగీ భేరి జిల్లా నాయకులు ధరావతు శ్రీనివాస రావు నాయక్ మాట్లాడుతూ శ్రీ హాథిరామ్ మహా భోగ్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేయాలని, తండాల్లో ఈ కార్యక్రమం చేయుటకు ప్రభుత్వం నిధులను కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఏలూరు జిల్లా నూతన కమిటీకి ఎన్నికైన జిల్లా అధ్యక్షులు బాణావతు మోహన రావు నాయక్, రాష్ట్ర కార్యదర్శి భూక్యా గోప్యా నాయక్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వడిత్యా రమేష్, గుగ్గులోతు రమేష్, లావుడియా కృష్ణకిషోర్, దారావతు హనుమంతు నాయక్, భూక్యా జ్యోతి, బాణావతు దేవి, బోడ ప్రమీల, దారావతు అరుణ మొదలగువారు పాలుగొన్నారు.



## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### ... జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం అక్టోబర్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



దీప కాంతులతో శోభాయమానంగా... సంప్రదాయబద్ధంగా నిర్వహించుకొనే పండగ దీపావళి. తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు. మన భారతదేశంలో చేసుకొనే ప్రతీ పండగకీ ఒక పరమార్థం ఉంది. మనకు జీవన శైలిని నేర్పుతుంది. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటాము. ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.

## బాణాసంచా ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు

**బాణాసంచా గోడౌన్లు, దుకాణాల వద్ద భద్రతా చర్యలు**

**ప్రమాదరహిత దీపావళి ని అందరం సంతోషంగా జరుపుకుందాం: జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**



**ఏలూరు అక్టోబర్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రజలందరూ ప్రమాదరహిత దీపావళిని సంతోషంగా జరుపుకునేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుండి ఆదివారం జిల్లాలో బాణాసంచా ప్రమాదాల నివారణపై జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ తో కలిసి కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ దీపావళి సమయంలో జిల్లాలో ఎక్కడా బాణాసంచా ప్రమాదాలు సంభవించకుండా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతీ బాణాసంచా దుకాణాల వద్ద సిబ్బందిని నియమించి పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో లైసెన్స్ కలిగిన బాణాసంచా తయారీ, నిల్వ, అమ్మకాల షాపుల వద్ద విద్యుత్, షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాల సమయంలో మంటలను ఆర్పేందుకు ఉపయోగించే పరికరాలు తప్పనిసరిగా ఉండేలా అధికారులు తనిఖీ చేయాలనీ, భద్రత ఏర్పాట్లపై షాపులు యజమానులకు అవగాహన కలిగించాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షణకు జిల్లా కలెక్టరేట్ లో 18002331077 టోల్ ఫ్రీ నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా అన్ని రెవిన్యూ డివిజినల్ కార్యాలయంలో కూడా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. బాణాసంచా దుకాణాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించకుండా విద్యుత్ శాఖాధికారులు విద్యుత్ కనెక్షన్లను పరిశీలించాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా జిల్లా స్థాయిలో 1912 టోల్ ఫ్రీ నెంబర్ తో, 9440902926, 9440904037, 9491030712 నంబర్లతో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ప్రమాద సమయంలో కంట్రోల్ రూమ్ సిబ్బందికి సమాచారం అందిస్తే వెంటనే సహాయక చర్యలు తీసుకుంటారన్నారు. బాణాసంచా హోల్ సేల్ షాపుల వద్ద ప్రజలు పెద్దఎత్తున గుమికూడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బాణాసంచా వలన కలిగే ప్రమాదాలు, వాటి నివారణాలపై ప్రజలకు అవగాహన కలిగిస్తే ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ బాణాసంచా దుకాణాల వద్ద తప్పనిసరిగా భద్రతా చర్యలు ఉండేలా అధికారులు తనిఖీలు చేయాలనీ, డ్రమ్ములతో నీరు, ఇసుక బకెట్లు ఉండేలా చూడాలన్నారు. బాణాసంచా అనధికార రవాణా కారణంగా ప్రమాదాలు సంభవిస్తుంటాయన్నారు. గత సంవత్సరం ఏలూరులో బాణాసంచాను స్కూటర్ పై తరలిస్తుండగా పేలి ఇద్దరు దుర్మరణం పాలయ్యారని, అటువంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అనధికార బాణాసంచా దుకాణాలు ఇళ్ల మధ్యలో ఉండడంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంటుందని, వాటిని పరిశీలించి నిర్వహించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ప్రజా రవాణా వాహనాలలో బాణాసంచా తరలించకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, డిపిఓ కె. అనురాధ, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**సోమవారం దీపావళి పండుగ సందర్భంగా**

## పిజిఆర్ఎస్ రద్దు...

**ప్రజలు గమనించవలసిందిగా మనవి...**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం అక్టోబర్ 19 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



20వ తేదీ సోమవారం దీపావళి పండుగ సందర్భంగా పిజిఆర్ఎస్ రద్దు చేయడమైనదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించ వలసినదిగా జిల్లా కలెక్టర్ కోరడమైనది.

ఉభయ గోదావరి
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## బాణసంచా అమ్మకాల్లో
# తగు జాగ్రత్తలు తప్పనిసరి!


**ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోండి.**
**పొగతాగేవారికి ప్రవేశం లేదు%-%అగ్నిమాపక పరికరాలు తప్పనిసరి.**
**చింతపల్లి సబ్ డివిజన్ ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా.**



**చింతపల్లి, అక్టోబర్ 19 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**
దీపావళి పండుగ సందడి ప్రారంభమవుతున్న వేళ బాణసంచా అమ్మకాల్లో జాగ్రత్తలు తప్పనిసరి అని చింతపల్లి సబ్‌డివిజన్ ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా సూచించారు. ప్రజల ప్రాణాల భద్రతే అత్యంత ప్రాధాన్యమని ఆయన పేర్కొన్నారు. ఆదివారం చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో సీఐ ఎం. వినోద్‌బాబు ఆధ్వర్యంలో బాణసంచా లైసెన్స్ పొందిన వ్యాపారులతో ఏఎస్పీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాణసంచా దుకాణాల వద్ద ధూమపానం చేసే వారిని దూరంగా ఉంచాలి. ప్రమాదాల అవకాశాలను ముందుగానే అరికట్టే చర్యలు తీసుకోవాలి. ప్రతి దుకాణంలో ఇసుక బస్తాలు, నీటి బకెట్లు, అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఉంచాలి. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిల్వ స్థలాలు సురక్షిత దూరంలో ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. దీపావళి ఆనందోత్సవంగా జరుపుకోవాలి గాని, నిర్లక్ష్యంతో ప్రమాదంగా మారకూడదు. ప్రతి వ్యాపారి బాధ్యతతో వ్యవహరించాలి. ప్రజల ప్రాణ భద్రతే మా మొదటి లక్ష్యం అని తెలిపారు. సీఐ ఎం. వినోద్‌బాబు మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా బాణసంచా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు. అగ్ని ప్రమాదాలు సంభవించిన వెంటనే పోలీసులకు, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో చింతపల్లి ఎస్సైలు వెంకటేశ్వరరావు, అన్నవరం ఎస్సై వీరబాబు, తహశీల్దార్ ఆనంద్, ఏరియా ఆసుపత్రి వైద్యాధికారి రమేష్, పోలీసు సిబ్బంది, బాణసంచా వ్యాపారులు పాల్గొన్నారు.

## చింతపల్లిలో బాణసంచా దుకాణాలకు జోష్!
**దీపావళి సందడితో కొనుగోలుదారుల రద్దీ.**





**చింతపల్లి, అక్టోబర్ 19 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**
దీపావళి పండుగ సమీపిస్తుండటంతో చింతపల్లి మండల కేంద్రం పండుగ వాతావరణంతో ముస్తాబైంది. రోడ్లు, భవనాల శాఖ కార్యాలయం ఆవరణలో అధికారులు అనుమతించిన నాలుగు బాణసంచా దుకాణాలు ఈ సీజన్‌లో కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. షాపుల్లో పటాకులు, ఫ్యాన్సీ బాంబులు, ఫ్లవర్‌పాట్స్, చక్రాలు, రాకెట్లు వంటి పలు రకాల బాణసంచా సామాగ్రి రంగురంగుల ప్యాకింగ్‌లతో అందుబాటులో ఉన్నాయి. పండుగకు ముందుగానే ప్రజలు కుటుంబాలతో షాపుల వద్దకు తరలివచ్చి కొనుగోళ్లలో మునిగిపోయారు. పిల్లలు చిన్న చక్రాలు, కుంభరాలు, స్పార్కర్లను ఎంచుకుంటుండగా, పెద్దవారు భారీ బాంబులు, రాకెట్లను తీసుకుంటూ సందడి చేస్తున్నారు. భద్రతా చర్యలు కఠినంగా పొగ తాగరాదు బోర్డులు ఆకర్షణ
అగ్ని ప్రమాదాలను నివారించేందుకు దుకాణాల వద్ద నీటి బారెల్లు, ఇసుక బకెట్లు, మట్టి సిద్ధంగా ఉంచారు. ప్రతి షాపులో పొగ తాగరాదు బోర్డులు ఏర్పాటు చేసి భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది పర్యవేక్షణలో విక్రయాలు జరుగుతుండగా, అధికారులు ప్రజలను సురక్షితంగా బాణసంచా కాల్చాలని విజ్ఞప్తి చేశారు.
స్థానిక వ్యాపారుల ఉత్సాహం గ్రామీణ కొనుగోలుదారుల రద్దీ
దీపావళి సందర్భంగా వ్యాపారులు ప్రత్యేక రాయితీలు ప్రకటించడంతో గ్రామీణ ప్రాంతాల నుంచీ ప్రజలు చేరుతున్నారు. పండుగ సమయానికి చింతపల్లి బజారు మొత్తం వెలుగులతో కళకళలాడుతోంది.

## సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి
**తెలుగు రాష్ట్రం : ఏలూరు జిల్లా/**




కుక్కునూరు: రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేసేందుకు కుక్కునూరు మండల కేంద్రంలో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సీపీఐ కుక్కునూరు మండల సమితి కోరారు. ఈ సందర్భంగా సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె. లక్ష్మయ్య మాట్లాడుతూ సీసీఐ కేంద్రం ఏర్పాటు కాకపోవడంతో పత్తి ప్రవేటు వ్యాపారస్తులకు తక్కువ ధరకు విక్రయించి రైతులు నష్టపోయే పరిస్థితి ఉంటుందని అన్నారు. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు పత్తి తీత సీజన్ కావడంతో దళారులు కన్ను పడి రైతు నిలువు దోపిడీకి గురైతున్నాడని పేర్కొన్నారు. తక్షణమే అధికారులు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు పత్తిని కొనుగోలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా. శ్యామల, రైతు సంఘం జిల్లా నాయకులు మైసాక్షి. వెంకటాచారి, సహాయ కార్యదర్శి కూరాకుల. బాబూరావు పాల్గొన్నారు.

# 97 కిలోల గంజాయి పట్టివేత - ఏడుగురు నిందితుల అరెస్ట్

- **రూ.1.07 లక్షల నగదు, 8 మొబైల్ ఫోన్లు స్వాధీనం.**
- **టాటా బొలెరో, ఇన్నోవా కారు, మూడు ద్విచక్ర వాహనాలు సీజ్.**
- **ఒడిశా నుంచి ఇతర రాష్ట్రాలకు అక్రమ రవాణా.**
- **చింతపల్లి సబ్ డివిజన్ ఏఎస్పి నవజ్యోతి మిశ్రా.**

**చింతపల్లి, అక్టోబర్ 19 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**
అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి సబ్ డివిజన్ పోలీసులు గంజాయి ముఠాపై మరోసారి సర్జికల్ స్ట్రైక్ చేశారు. అక్రమ రవాణాపై ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించి 97 కేజీల గంజాయి, రూ.1 లక్ష 7 వేల 900 నగదు, 8 మొబైల్ ఫోన్లు, టాటా బొలెరో, ఇన్నోవా కారు, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో ఏడుగురు నిందితులు అదుపులోకి తీసుకున్నారు. చింతపల్లి సబ్ డివిజన్ ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒడిశా రాష్ట్రం నుంచి గంజాయిని ఆంధ్రప్రదేశ్ మీదుగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు గూఢచార సమాచారంతో





ముందస్తు నిఘా ఏర్పాటు చేశామన్నారు. చింతపల్లి సీఐ ఎం వినోద్ బాబు పర్యవేక్షణలో అన్నవరం ఎస్సై వీరబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం గొడ్డు గూరలమెట్ట గ్రామం సమీపంలో వాహనాల తనిఖీలు చేపట్టగా, బియ్యం సంచుల మాదిరిగా దాచిన గంజాయి బయటపడిందని వివరించారు. సీజ్ చేసిన గంజాయి మార్కెట్ విలువ దాదాపు రూ.10 లక్షలు ఉంటుందని ఆయన వివరించారు. ఈ ముఠా ఒడిశా నుంచి గంజాయిని తెచ్చి, చింతపల్లి మండలం బెన్నవరం, మామిడిపల్లి, లంబసింగి మార్గం గుండా తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాలకు తరలించే ప్రయత్నం చేసినట్లు విచారణలో తేలిందని వెల్లడించారు. అరెస్టు చేసిన ఏడుగురిని కోర్టులో హాజరుచేయనున్నట్లు ఏఎస్పీ తెలిపారు. ఈ రవాణా వెనుక మరికొందరు ఉన్నట్టు అనుమానం వ్యక్తమవుతోంది. వారిని గుర్తించేందుకు దర్యాప్తు వేగవంతం చేశాం అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలను వాడుకుని గంజాయి రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు. చింతపల్లి సబ్ డివిజన్ పరిధిలో గంజాయి వ్యాపారం నిర్మూలన లక్ష్యంగా ప్రత్యేక దళాలు ఏర్పాటు చేశాం. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న పోలీస్ బృందం చాకచక్యానికి ప్రశంసలు అర్హం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నవరం ఎస్సై వీరబాబు, చింతపల్లి ఎస్సై వెంకటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది కీలక పాత్ర పోషించారు.

# పోలవరం నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి

**పాడైపోయిన రోడ్లు నిర్మాణం చేపట్టాలి.**
**వ్యకాస మండల కమిటీ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి నాగేంద్రరావు**

**తెలుగు రాష్ట్రం: ఏలూరు జిల్లా/**
కుక్కునూరు అక్టోబర్ 19 : మూడు నెలలుగా గోదావరి వరద మండలాన్ని చుట్టుముట్టడంతో వ్యవసాయ పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం మీడియం కృష్ణ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథి నాగేంద్రరావు మాట్లాడుతూ ఎన్నడూ లేనివిధంగా గోదావరి వరదలు 8 పర్యాయాలు మండలాన్ని కుదిపేయగా రైతు కూలీలు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు, వ్యవసాయ రైతులు కాల అనుగుణంగా అదును లేక రైతులు మిర్చి, పత్తి, పంటల సాగును విరమించుకున్నారని తెలిపారు.



ముంపు మండలాల్లోని కూలీలకు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ పురుగురుగు రాష్ట్రం తెలంగాణ ప్రాంతానికి వెళ్లి పనులు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం స్పందించి ముంపు మండలాలపై ప్రత్యేక దృష్టి సారించి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మండలాల్లోని నిర్వాసితులకు పునరావాస, ఇంటి పరిహారం,18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఇక్కడి నుండి తరలించే తేదీనే కటాఫ్ తేదీగా నిర్ణయించి పరిహారం చెల్లించాలని, నిర్వాసితులకు పునరావాస కాలనీల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి ఆ ప్రాంతంలో ఉపాధి పనులు కల్పించాలని, మండలంలో పత్తి కొనుగోలు చేయడానికి సీసీఐ కేంద్రం ఏర్పాటు చేయాలని, రోడ్లు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్, వ్యకాస మండల కార్యదర్శి షేక్ ఖాసీం,నాయకులు నాగేశ్వరరావు, లక్ష్మయ్య, నగేష్, కుమారి, బాలరాజు,సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణలతో మన దేశ ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి
# మార్కెటింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడతాయి

- **జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఒక వరం**
- **సూపర్ జీఎస్టీ తో దేశంలో పెరిగిన వస్తువుల అమ్మకాలు**
- **సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ అవగాహనలో భాగంగా బైక్ ర్యాలీ లో పాల్గొన్న రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**



**ఏలూరు/నూజివీడు, అక్టోబర్, 19 : తెలుగు రాష్ట్ర ప్రతినిధి.**
జీఎస్టీ సంస్కరణలు కారణంగా మన దేశ ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి మార్కెటింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ' కార్యక్రమంలో భాగంగా ఆదివారం నూజివీడు పట్టణంలో ఉత్సాహపూరిత వాతావరణంలో పెద్ద ఎత్తున జరిగిన బైక్ ర్యాలీ లో మంత్రి పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాను స్వయంగా బైక్ ని నడుపుతూ ప్రజలను మరింత ఉత్సాహ పరిచారు. బైక్ ర్యాలీ నూజివీడు జంక్షన్ రోడ్డులోని పోతిరెడ్డిపల్లి టర్నింగ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం నుండి ప్రారంభమై చిన్న గాంధీ బొమ్మ సెంటర్, పెద్ద గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున సాగింది. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశపు హాలులో జరిగిన కార్యక్రమాన్ని మంత్రి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభ్యలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పార్థసారథి మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఒక వరమని, ప్రజల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చాయన్నారు. ప్రజలకు మేలు జరిగేలా, ప్రజల జీవనవిధానం మెరుగుపడి, ఆర్థికంగా అభివృద్ధితో సంతోషంగా ఉండాలన్నది ఆశయంతో జీఎస్టీ స్లాబులను గణనీయంగా తగ్గించాయన్నారు. జీఎస్టీ సంస్కరణలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వేల కోట్ల రూపాయలలో నష్టం వచ్చినప్పటికీ, ప్రజలలో కొనుగోలు శక్తి ని పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణల కనరణంగా మనం ఇంట్లో వినియోగించే నిత్యావసర వస్తువులైనా పాలు నుండి వాహనాలు, రైతులు సాగుకు వినియోగించే వస్తువులు, ట్రాక్టర్లు వంటి యంత్ర పరికరాలు, భారీ వాహనాలు లక్షల రూపాయలలో తగ్గాయన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ముడిసరుకులు ధరలు తగ్గి, వస్తువులు తయారీ తగ్గడంతో మన దేశ ఉత్పత్తులు తక్కువధరలకే నాణ్యమైన వస్తువులు లభించడంతో ప్రపంచ స్థాయిలో మన ఉత్పత్తులకు మరింత గిరాకీ పెరిగి మార్కెటింగ్ సౌకర్యాలు మరింత పెరుగుతాయన్నారు. ఔషదాలపై 5 శాతానికి జీఎస్టీ తగ్గించడం, కేన్సర్ వంటి దీర్ఘకాలిక రోగాలకు వాడే ఔషదాలపై జీఎస్టీని పూర్తిగా మినహాయించడంతో వాటిని వినియోగించేవారి ఎంతో స్వాంతన కలుగుతుందన్నారు. అంతేకాక జీవిత, ప్రమాద, ఆరోగ్య భీమాల ప్రీమియంలపై జీఎస్టీ ని పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. వీటిని ప్రజలందరూ పూర్తిగా తెలుసుకునేలా, జీఎస్టీ సంస్కరణల ఫలాలు ప్రతీ కుటుంబానికి అందేలా, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా వాటిపై ప్రజలకు మరింత అవగాహన కలిగించేందుకు గత నెల రోజుల నుండి వివిధ అంశాలపై గ్రామ/వార్డ్ సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ పై జిల్లాలోని 7 లక్షల కుటుంబాలకు ప్రతీ ఇంటికి వెళ్లి అవగాహన కలిగించడం జరిగిందన్నారు. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ను ప్రజలందరూ సద్వినియోగం చేస్తుకుంటున్నారని, నెలరోజుల్లోనే షుమారు లక్ష కోట్ల రూపాయలకు పైగా అమ్మకాలు పెరిగాయన్నారు. పాత జీఎస్టీ ధరలకు వస్తువులను అమ్మే వారిని ప్రజలు ప్రశ్నించాలని, వారిపై ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న జీఎస్టీ సంస్కరణలపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు, జీఎస్టీ ఫలాలు ప్రతీ కుటుంబానికి అందాలన్న లక్ష్యంతో నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జీఎస్టీ సంస్కరణలతో అన్ని రకాల వస్తువుల ధరలు తగ్గడంతోపాటు ప్రజల కొనుగోలు శక్తి కూడా పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ ఎం. శ్రీహరి, నూజివీడు మునిసిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, కో ఆప్షన్ మెంబెర్ సిహెచ్. దుర్గ ప్రసాద్, నియోజకవర్గంలోని మండల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, టిడిపి పార్టీ నూజివీడు పట్టణ అధ్యక్షులు జగదీశ్, ప్రముఖులు వాసు, ప్రభు, ఆది, ఇళయరాజా, ప్రసాద్, వేణు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మరీ ఇలా ఆడారేంటి..

## పునరాగమనంలో నిరాశపరిచిన రో-కో

ఆస్ట్రేలియా : అందరి దృష్టి వారిపైనే.. మరోవైపు తమ భవిష్యత్‌ను నిర్ణయించే సిరీస్ ఇది. అలాంటి సమయంలో ఎలా ఆడాలి. గొప్ప ప్రదర్శన చేసి తమపై వచ్చే విమర్శలను పటాపంచలు చేయాలి. అయితే, ఆ స్టార్ ఆటగాళ్లు పునరాగమనంలో తేలిపోయారు. పేలవ ప్రదర్శనతో అభిమానులను తీవ్రంగా నిరాశ పరిచారు. వారే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌తో సుదీర్ఘ కాలం అనంతరం మైదానంలోకి దిగిన ఈ స్టార్ క్రికెటర్లు పెర్త్ మ్యాచ్‌లో దారుణంగా విఫలమయ్యారు.



### అదిరే ఆరంభాన్ని ఇస్తాడనుకుంటే..

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమ్ఇండియాకు శుభారంభం దక్కలేదు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన రోహిత్ (8) పేలవ ప్రదర్శనతో వెనుదిరిగాడు. తన శైలికి భిన్నంగా షాట్లు ఆడటంలో ఇబ్బందులు పడ్డాడు. స్టార్క్ వేసిన తొలి ఓవర్‌లో ఒకటే పరుగు తీసిన రోహిత్.. ఆ తర్వాత మూడో ఓవర్‌లో ఒక ఫోర్ మాత్రమే బాదాడు. అనంతరం హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో బంతి ఎడ్జ్ తీసుకుని రెన్‌షా చేతుల్లోకి వెళ్లింది. దీంతో 14 బంతులు ఆడిన రోహిత్ వెనుదిరిగాడు. కెప్టెన్సీ భారం లేని ప్రస్తుత సమయంలో దూకుడుగా ఆడి టీమ్ఇండియాకు అదిరే ఆరంభాన్ని ఇస్తాడని అందరూ ఆశించారు. అయితే రోహిత్ ఇలా తీవ్రంగా నిరాశపరచడం అతడి వన్డే భవిష్యత్‌పై తీవ్ర ప్రభావం చూపేదే.

ఇక మరో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఆట మరి దారుణంగా ఉంది. చాలా కాలం అనంతరం మైదానంలో అడుగుపెట్టిన విరాట్.. 8 బంతులు ఎదుర్కొని డకౌట్‌గా వెనుదిరిగాడు. మరోసారి తన బలహీనతను చాటుకొని మిచెల్ స్టార్క్ బౌలింగ్ ఆఫ్‌సైడ్ బంతిని కదలించి ఔట్ కావడం గమనార్హం.

వన్డే జట్టుకు నూతన సారథిగా వచ్చిన శుభ్‌మన్ గిల్ (10) ఇబ్బంది పడ్డాడు. ఒత్తిడికి గురై అనవసరంగా లెఫ్ట్ సైడ్ వెళ్లిన బంతిని ఆడేసి వికెట్ సమర్పించాడు. వన్డేల్లో తొలిసారి ఈ టాప్ -3 బ్యాటర్లు తక్కువ పరుగులు చేయడం ఇదే తొలిసారి. ఈ మ్యాచ్‌లో 18 పరుగులే చేయగా.. అంతకుముందు 2023లో పాక్‌పై 25 పరుగులు (రోహిత్ 11, గిల్ 10, కోహ్లీ 4) చేశారు.

### వారికి కీలకం..

టీమ్ఇండియా కంటే ఈ వన్డే సిరీస్ రోహిత్-కోహ్లీలకు ఎంతో కీలకమేనన్న విషయం అందరికీ తెలిసిందే. ఎందుకంటే టెస్టులు, టీ20లకు వీడ్కోలు పలికిన వీరు కేవలం వన్డే ఫార్మాట్‌లోనే కొనసాగుతున్నారు. 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆడాలన్న వీరి ఆశలు సజీవంగా నిలవాలంటే నిలకడగా రాణించాలి. సుదీర్ఘ కాలం అనంతరం అంతర్జాతీయ క్రికెట్ ఆడుతున్న వీరు.. తమ పునరాగమనాన్ని గొప్పగా చాటుకోవాల్సి ఉంది. అయితే.. ఇలా ఆరంభంలోనే పేలవ ప్రదర్శన చేయడంతో.. వీరి వన్డే భవిష్యత్‌పై ఈ అంశం ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. కుర్రాళ్ల నుంచి పోటీ ఎక్కువ ఉన్న ఈ సమయంలో ప్రతి మ్యాచ్‌ను అందిపుచ్చుకోవాల్సిందే.

# నిరాశపర్చిన బ్యాటర్లు..

## ఆస్ట్రేలియాతో తొలి వన్డేలో

# భారత్ ఓటమి



**పెర్త్: ఆస్ట్రేలియా పర్యటనను టీమ్ఇండియా పేలవంగా ఆరంభించింది. పెర్త్‌లో జరిగిన తొలి వన్డేలో భారత్‌పై ఆసీస్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్‌కు వరుణుడు పలుమార్లు ఆటంకం కలిగించడంతో ఆటను 26 ఓవర్లకు కుదించారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమ్ఇండియా.. నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 136 పరుగులు చేసింది. డక్‌వర్త్ లూయిస్ ప్రకారం ఆస్ట్రేలియాకు 131 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగా.. 21.1 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ మిచెల్ మార్ష్ (46లిబీ 52 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లు), జోష్ ఫిలిప్ (37బీ 29 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు. రెన్ షా (21లి) పరుగులు చేశాడు. ట్రావిస్ హెడ్ (8)ని అర్ష్‌దీప్ వెనక్కి పంపగా.. మాథ్యూ షార్ట్ (8)ని అక్షర్ ఔట్ చేశాడు. సుందర్ బౌలింగ్‌లో ఫిలిప్ పెవిలియన్ చేరాడు. రెండో వన్డే గురువారం జరగనుంది.**

తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా బ్యాటర్లలో కేఎల్ రాహుల్ (38బీ 31 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) టాప్ స్కోరర్. అక్షర్ పటేల్ (31) ఫర్వాలేదనిపించాడు. విరాట్ కోహ్లీ డకౌట్ కాగా.. రోహిత్ శర్మ (8), శుభ్‌మన్ గిల్ (10), శ్రేయస్ అయ్యర్ (11), వాషింగ్టన్ సుందర్ (10), నితీశ్ రెడ్డి (19లి) పరుగులు చేశారు. ఆస్ట్రేలియా బౌలర్లలో హేజిల్‌వుడ్, మిచెల్ ఓవెన్, కునెమన్ రెండేసి వికెట్లు పడగొట్టగా.. మిచెల్ స్టార్క్, నాథన్ ఎలిస్‌కు చెరో వికెట్ దక్కింది.

# ఉత్కంఠ పోరులో టీమిండియా ఓటమి

**ఇంగ్లండ్ చేతిలో 4 పరుగుల స్వల్ప తేడాతో పరాజయం**
**సెంచరీతో చెలరేగిన హీథర్ నైట్**
**స్మృతి మంధన, హర్మన్‌ప్రీత్ కౌర్ అర్ధశతకాలతో పోరాటం**
**ఆల్ రౌండ్ షోతో ఆకట్టుకున్న దీప్తి శర్మ (4 వికెట్లు, 50 పరుగులు)**
**289 పరుగుల లక్ష్య ఛేదనలో విఫలమైన టీమిండియా**



ఐసీసీ మహిళల ప్రపంచ కప్ 2025లో భారత జట్టుకు నిరాశ ఎదురైంది. ఆదివారం ఇందోర్‌లోని హెూల్కర్ స్టేడియం వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా చివరి వరకు పోరాడినా విజయం సాధించలేకపోయింది. హెూరాహెూరీగా సాగిన ఈ పోరులో ఇంగ్లండ్ 4 పరుగుల స్వల్ప తేడాతో గెలుపొందింది. స్మృతి మంధన (88), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (70), దీప్తి శర్మ (50) అర్ధశతకాలతో రాణించినా జట్టును గెలిపించలేకపోయారు. 289 పరుగుల లక్ష్యఛేదనలో భారత్ 6 వికెట్లకు 284 పరుగులు చేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. స్వల్ప స్కోర్లకే ఓపెనర్ ప్రతిక రావల్, హర్లీన్ డియోల్ వికెట్లను కోల్పోయింది. ఆ తర్వాత ఓపెనర్ స్మృతి మంధన, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అద్భుత భాగస్వామ్యంతో జట్టును ఆదుకున్నారు. వీరిద్దరూ ఇంగ్లండ్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ స్కోరు బోర్డును ముందుకు నడిపించారు. అయితే కీలక సమయంలో వీరిద్దరూ ఔట్ కావడంతో మ్యాచ్‌పై ఇంగ్లండ్ పట్టు సాధించింది. చివర్లో దీప్తి శర్మ వేగంగా ఆడినా, మిగతా బ్యాటర్ల నుంచి సరైన సహకారం అందకపోవడంతో భారత్ 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 284 పరుగులు మాత్రమే చేసి పరాజయం పాలైంది. చివరి ఓవర్లో, విజయానికి 14 పరుగులు అవసరం కాగా, టీమిండియా 9 పరుగులే చేయడంతో ఓటమి తప్పలేదు. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ జట్టు, నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 288 పరుగులు చేసింది. హీథర్ నైట్ (109) అద్భుతమైన సెంచరీతో జట్టుకు భారీ స్కోరు అందించింది. ఆమెకు అమీ జోన్స్ (56), కెప్టెన్ నాట్ సివర్-బ్రంట్ (38) చక్కటి సహకారం అందించారు. భారత బౌలర్లలో ఆల్ రౌండర్ దీప్తి శర్మ 4 వికెట్లతో సత్తా చాటింది. శ్రీ చరణికి రెండు వికెట్లు దక్కాయి. కాగా, ఈ ఓటమితో టీమిండియా సెమీస్ అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారాయి. ఈ మ్యాచ్‌కు ముందు టీమిండియా అమ్మాయిల జట్టు... దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్ల చేతిలోనూ ఓటమిపాలైంది. భారత్ తన తదుపరి మ్యాచ్ ను ఈ నెల 23న నవీ ముంబైలో న్యూజిలాండ్ తో ఆడనుంది. ఆ తర్వాత తన చివరి లీగ్ మ్యాచ్ ను అక్టోబరు 26న బంగ్లాదేశ్ తో ఆడనుంది. సెమీస్ ఆశలు నిలవాలంటే ఈ రెండు మ్యాచ్‌ల్లో గెలవడం తప్పనిసరి. అప్పుడు కూడా ఇతర మ్యాచ్ ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.

# జ్యోతి... పతక ఖ్యాతి

## మహిళల కాంపౌండ్‌లో కాంస్యంతో చరిత్ర




**నాన్‌జింగ్ (చైనా) : ఆర్చరీ ప్రపంచకప్ ఫైనల్ ఆర్చరీ ప్రపంచకప్ ఫైనల్ టోర్నీలో ఇప్పటిదాకా భారత్.. మహిళల వ్యక్తిగత కాంపౌండ్‌లో పతకం నెగ్గలేదు. కఠినమైన పోటీ ఉండే ఈ టోర్నీలో చాలామంది ఆర్చర్లు పోటీపడినా రిక్తహస్తమే మిగిలింది. కానీ శనివారం కథ మారింది. సుదీర్ఘ విరామం తర్వాత మన జెండా పోడియంపై ఎగిరింది. కారణం వెన్నం జ్యోతి సురేఖ..! ఒత్తిడి నెలకొన్నా.. వాతావరణ పరిస్థితులు కష్టంగా ఉన్నా.. దీక్షతో నిలిచిన ఈ తెలుగమ్మాయి భారత్‌కు ఈ విభాగంలో తొలి పతకాన్ని సాధించి పెట్టింది. కాంస్యంతో మెరిసింది.**

ప్రపంచ వేదికపై అదిరే ప్రదర్శనలు చేస్తున్న జ్యోతి సురేఖ మరోసారి మెరిసింది. ఆర్చరీ ప్రపంచకప్ ఫైనల్ టోర్నీలో ఈ విజయవాడ అమ్మాయి కాంస్యంతో సత్తా చాటింది. శనివారం కాంపౌండ్ మహిళల సింగిల్స్ కాంస్య పోరులో సురేఖ 150-145తో ఎలా గిబ్సన్ (బ్రిటన్)ను ఓడించింది. ఈ పోరులో ఆమె వరుసగా 15 సార్లు ఫర్‌ఫెక్ట్ టెన్ స్కోరు చేయడం విశేషం. స్కోరు 120-126గా ఉన్న దశలో జ్యోతి వరుసగా మూడు ఫర్‌ఫెక్ట్ టెన్‌లతో పతకాన్ని ఎగరేసుకుపోయింది. అంతకుముందు సెమీఫైనల్లో ఆండ్రియా బెసెరా (మెక్సికో) చేతిలో జ్యోతి 143-145తో ఓడింది. ఈ మ్యాచ్‌లో జ్యోతి గట్టిగానే పోరాడినా.. ఆఖర్లో ఆండ్రియా పైచేయి సాధించింది. సెమీస్‌లో ఓడినా.. కాంస్య పోరాటంలో జ్యోతి పట్టుదల ప్రదర్శించింది. 2022, 2023 ప్రపంచకప్ ఫైనల్ టోర్నీల్లో పతక రౌండ్ చేరకుండానే జ్యోతి వెనుదిరిగింది. ప్రస్తుత టోర్నీలో మరో భారత ఆర్చర్ మధుర తొలి రౌండ్లోనే ఓడింది. ఆమె 142-145తో మరియానా బెర్నల్ (మెక్సికో)కు తలొంచింది. పురుషుల సింగిల్స్‌లో పతకం ఆశలు పెట్టుకున్న రిషబ్ యాదవ్ నిరాశ పరిచాడు. అతడు త్రుటిలో కాంస్యాన్ని చేజార్చుకున్నాడు. కాంస్య పోరులో రిషబ్ 147-147తో మైక్ స్కాల్‌సెర్ (నెదర్లాండ్స్) సమానంగా నిలిచాడు. షఉటాఫ్‌లోనూ రిషబ్, స్కాల్‌సెర్ చెరో పది పాయింట్లు సాధించారు. కానీ అంతర వృత్తానికి బాగా దగ్గరగా బాణం వేసిన స్కాల్‌సెర్ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఇప్పటివరకు భారత్ తరఫున కాంపౌండ్ పురుషుల సింగిల్స్‌లో అభిషేక్ వర్మ మాత్రమే పతకాలు నెగ్గాడు. అతడు 2015లో రజతం, 2018లో కాంస్యం సాధించాడు. ప్రపంచకప్ ఫైనల్ టోర్నీకి రికర్వ్‌లో ఒక్క భారత ఆర్చర్ కూడా అర్హత సాధించలేదు.

# పసిడి పోరుకు తన్వి

**గువాహటి: ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్‌లో భారత సంచలన తార తన్వి శర్మ జోరు కొనసాగుతోంది. సుదీర్ఘ విరామం తర్వాత మహిళల సింగిల్స్‌లో భారత్‌కు పతకం ఖాయం చేసిన ఈ పంజాబ్ అమ్మాయి.. స్వర్ణ పతకానికి అడుగు దూరంలో నిలిచింది. శనివారం సెమీఫైనల్లో ఆమె 15-11, 15-9తో లి సియా (చైనా)ను ఓడించింది.**

తొలి గేమ్ ఆరంభం నుంచి దూకుడుగా ఆడిన తన్వి 7-3తో ఆధిక్యంలో నిలిచింది. ఈ దశలో లి సియా పుంజుకుని 7-8తో తన్విని సమీపించింది. కానీ అక్కడ నుంచి భారత అమ్మాయి ప్రత్యర్థికి ఎక్కువ అవకాశం ఇవ్వకుండా గేమ్ గెలిచింది. రెండో గేమ్‌లోనూ తన్విదే జోరు. 12-4తో తిరుగులేని ఆధిక్యంలో నిలిచిన ఆమె.. అదే ఊపులో గేమ్‌తో పాటు మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. ఆదివారం టైటిల్ పోరులో అన్యాపత్ (థాయ్‌లాండ్)తో తన్వి అమీతుమీ తేల్చుకోనుంది. సైనా అపర్ణా పోపట్ తర్వాత భారత్ నుంచి ఈ టోర్నీలో ఫైనల్ చేరిన ఘనత తన్విదే.



CINIMA NEWS
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన పరిణీతి చోప్రా



ప్రముఖ బాలీవుడ్ నటి పరిణీతి చోప్రా, రాజకీయ నాయకుడు రాఘవ్ చద్దా దంపతుల ఇంట ఆనందం వెల్లివిరిసింది. వీరిద్దరూ తల్లిదండ్రులుగా ప్రమోషన్ పొందారు. పరిణీతి ఆదివారం ఓ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. ఈ సంతోషకరమైన వార్తను ఈ జంట తమ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు ఓ అందమైన సందేశాన్ని పోస్ట్ చేశారు. "వాడొచ్చేశాడు! మా అబ్బాయి... అతను లేని జీవితాన్ని ఇప్పుడు ఊహించుకోలేకపోతున్నాం. మా చేతులు నిండాయి, మా హృదయాలు మరింతగా నిండాయి. మొదట మేమిద్దరం ఉన్నాం, ఇప్పుడు మాకు సర్వస్వం లభించింది" అంటూ భావోద్వేగభరితమైన నోట్‌ను రాసుకొచ్చారు. ఈ వార్త తెలియగానే అభిమానులు, పలువురు సెలబ్రిటీలు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ప్రసవం కోసం పరిణీతి కొద్ది రోజుల క్రితమే ఢిల్లీకి చేరుకున్నారని సమాచారం. ఆదివారం ఉదయం ఆమె ఢిల్లీలోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో చేరగా, వైద్యులు ప్రసవం చేశారు. ప్రస్తుతం తల్లీబిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు తెలుస్తోంది. రెండేళ్ల క్రితం రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో పరిణీతి, రాఘవ్ వివాహం అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. 2023 సెప్టెంబర్ 24న జరిగిన ఈ వేడుకకు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ వంటి పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు హాజరయ్యారు. బాలీవుడ్ గ్లామర్, రాజకీయ వైభవం కలగలిసిన ఈ పెళ్లి అప్పట్లో దేశవ్యాప్తంగా అందరి దృష్టినీ ఆకర్షించింది. లండన్‌లో చదువుకునే రోజుల్లో మొదలైన వీరి స్నేహం, కొన్నేళ్ల తర్వాత ప్రేమగా మారి పెళ్లి బంధంతో ఒక్కటయ్యారు.

## 'బాహుబలి ది ఎపిక్ 2025' విడుదల వెనుక

# లాయిడ్ గ్రూప్ అధినేత..?




ఇదేదో లాయిడ్ గ్రూప్ అధినేత 'బాహుబలి- ది ఎపిక్2025' విడుదల వెనుక ఉన్నారంటే%ొ% ఆ సినిమాని తను రిలీజ్ చేస్తున్నాడేమో అనుకునేరు. లేదా%ొ% ఈ సినిమాకి కావాల్సిన ఏమైనా ఆర్థిక వ్యవహారాలను అందిస్తున్నారేమోనని పొరపాటు పడేరు. అదేమీ కాదు%ొ% ఈ సినిమా రెండు పార్టులుగా గతంలో విడుదలైన విషయం తెలిసిందే. రెండు పార్టులు ఎంత బ్లాక్ బస్టర్ హిట్ అయ్యాయో%ొ% అలాగే దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి అండ్ టీమ్ కి ప్రపంచ వ్యాప్తంగా ఎంత పాపులారిటీ వచ్చిందో తెలిసిందే. ఈ సినిమా రెండు పార్టులు కలిపి ఇప్పుడు ఒకే పార్టు కింద 'బాహుబలి- ది ఎపిక్2025' పేరుతో ఈ నెల 31న ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతోంది. దీనికి సంబంధించిన అన్ని కార్యక్రమాలను దర్శకుడు పూర్తి చేశారు. దాని రన్ టైమ్ కూడా ఎంతనో చెప్పేశారు. ఇప్పుడు అసలు విషయం ఏంటంటే%ొ% బాహుబలి2 విడుదలైన వారానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త, లాయిడ్ గ్రూప్ అధినేత విక్రం నారాయణరావు ట్విట్టర్ లో దర్శకుడు రాజమౌళిని ట్యాగ్ చేస్తూ.. మే 6వ తేదీ 2017న ఓ పోస్ట్ వేశాడు. అంటే.. బాహుబలి2 విడుదలైన (ఏప్రిల్ 28, 2017) వారం రోజులకు ట్వీట్ చేశారన్నమాట. 'ఆ ట్వీట్ సారాంశం ఏంటంటే%ొ% 'రాజమౌళి గారు%ొ% బాహుబలి పార్ట్ 1,2 కలిపి ఎడిట్ చేసి ఒక సినిమాగా రిలీజ్ చెయ్యండి. ఇది ఇప్పటి వరకు ప్రపంచ సినిమా చరిత్రలో జరగని అద్భుతం. ఈ అద్భుతం తో మళ్లీ తక్కువలో తక్కువగా రూ.500 కోట్లు కలెక్షన్స్ రాబట్టవచ్చు. అలాగే ప్రేక్షకులకు మరో అద్భుతమైన అనుభూతిని మీ ఎడిటింగ్ సామర్థ్యాలతో చూపించవచ్చు' అని ట్వీట్ వేశారు. తన వ్యాపార సామర్థ్యాలతో లాయిడ్ గ్రూప్ అధినేతగా ఎదిగిన ఆయన%ొ% తన ముందు చూపు ఆలోచనలతో రెండు పార్టులుగా విడుదలైన ఓ సినిమాను ఒకే పార్టుకింద విడుదల చేయండని ఏడేళ్ల క్రితం తను ట్విట్టర్ లో పంచుకున్న అభిప్రాయం ఇప్పుడు నిజం అవుతున్నందుకు చాలా సంతోషపడుతున్నారు. ఏడేళ్ల క్రితమే చేసిన ఈ ఆలోచనపై ఆయనను అభినందిస్తున్నారు. అటు వ్యాపార రంగంలోనే కాదు ఇటు సినిమా రంగంలోనూ విజన్ ఉన్న వ్యాపారవేత్తగా విక్రం నారాయణ రావు గారిపై ప్రశంసల వర్షం కురుస్తోంది.

## హీరోయిన్లు కేవలం

# గ్లామర్ డాల్..

## రాధిక ఆప్టే



హిందీ, తమిళ, తెలుగు భాషల్లో హీరోయిన్‌గా రాణించిన రాధిక ఆప్టే హీరోయిన్ల పట్ల జరిగే అన్యాయాన్ని వివక్షతను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ ఉంటుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా రాధిక ఆప్టే హీరోలను బాగా చూపిస్తూ.. హీరోయిన్లను తక్కువ చేసి చూపించే వారిపై మండిపడింది. ఆమె మాట్లాడుతూ.. "సినిమా కథలు ఎక్కువగా హీరో చుట్టూనే తిరుగుతూ ఉంటాయి. హీరోయిన్లను కేవలం గ్లామర్ డాల్‌గా చూపించడం వరకు మాత్రమే పరిమితం చేస్తారు. ఎప్పుడైనా సరే హీరోయిన్ హీరో వెనకాల ఉండేలా.. హీరోని కాపాడండి అని అడిగేలాంటి పాత్రల్లోనే చూపిస్తారు. హీరో ముందు ఉంటే హీరోయిన్ వెనకాల లేదా పక్కన నిల్చోవాలి అంతే. హీరోయిన్లు కేవలం గ్లామర్ పాత్రలకు మాత్రమే సెట్ అవుతారని అనుకుంటారు.. హీరోయిన్లను ఏ విధంగా వాడుకోవాలో కూడా తెలియడం లేదు"అని అన్నారు. అయితే రాధిక ఆప్టే చేసిన ఈ వ్యాఖ్యల్లో 100% నిజం ఉంది. ఎందుకంటే ఏ సినిమా చూసినా కూడా అందులో హీరోని ఎలివేట్ చేస్తూ హీరోయిజాన్ని చూపిస్తారు తప్ప హీరోయిన్ ని ఎవరు కూడా పట్టించుకోరు. కేవలం ఐటమ్ సాంగ్ లకు లేదా రొమాన్స్ చేసే పాత్రలకు మాత్రమే వారిని తీసుకుంటారు. మిగతా కథ మొత్తం హీరో చుట్టూనే తిరుగుతుంది.అందుకే రాధిక ఆప్టే ఇలాంటి కామెంట్స్ చేసింది.అయితే హీరోయిన్లను పెట్టి కూడా పవర్ ఫుల్ సినిమాలు తీయవచ్చని ప్రతిసారి ఈ అంశాన్ని ఎత్తి చూపుతుంది రాధిక ఆప్టే.

# నవంబర్ 7న "ప్రేమిస్తున్నా" విడుదల



వరలక్ష్మీ పప్పుల ప్రజెన్స్ లో కనకదుర్గారావు పప్పుల నిర్మాతగా భాను దర్శకత్వంలో సరికొత్త ప్రేమకథతో రాబోతున్న సినిమా ప్రేమిస్తున్నా. సాత్విక్ వర్మ, ప్రీతి నేహా హీరో హీరోయిన్లు గా నటించారు. పోస్ట్ ప్రొడక్షన్స్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ప్రేమిస్తున్నా సినిమా నవంబర్ 7న థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ప్రెస్ మీరు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ప్రేమిస్తున్నా చిత్రం నుండి సోల్ ఆఫ్ ప్రేమిస్తున్నా ను మేకర్స్ విడుదల చేశారు. 56 సెకెన్స్ నిడివి ఉన్న కంటెంట్ యువతను విపరీతంగా ఆకట్టుకొంటోంది. సినిమా ఎలా ఉండబోతోందో ఈ వీడియోలో చెప్పే ప్రయత్నం చేశారు చిత్ర యూనిట్. ఇంటెన్స్ లవ్ స్టోరీగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. స్వచ్ఛమైన ప్రేమకథతో రాబోతున్న ఈ సినిమాలో సాత్విక్ వర్మ, ప్రీతి నేహా పోటీపడి నటించారు. దర్శకుడు భాను ప్రేమిస్తున్నా సినిమాను న్యూ ఏజెడ్ లవ్ స్టోరీగా ఆడియన్స్ కు చూపించబోతున్నారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా సాంగ్స్ కు మంచి రెస్పాన్స్ లభించింది, యూట్యూబ్ లో మిలియన్ వ్యూస్ తో ప్రేక్షకాధారణ పొందింది. ఈ సందర్భంగా దర్శకుడు భాను మాట్లాడుతూ "అన్ కండీషనల్ లవ్ తో తెరకెక్కిన సినిమా ప్రేమిస్తున్నా. ఇప్పటివరకు తెలుగులో అంత అన్ కండీషనల్ లవ్ తో ఏ సినిమా రాలేదు, అద్భుతమైన పాటలు, పర్ఫార్మెన్స్ తో ఈ చిత్రం నవంబర్ 7న థియేటర్స్ లో విడుదల కానుంది. చాలా కాలం తరువాత వస్తోన్న బ్యూటిఫుల్ లవ్ స్టోరీ ఈ సినిమా, మేము విడుదల చేసిన సోల్ ఆఫ్ ప్రేమిస్తున్నా కు అన్ని వర్గాల ఆడియన్స్ నుండి సూపర్బ్ రెస్పాన్స్ లభిస్తోందని" అన్నారు. ఇదొక మ్యూజికల్ లవ్ స్టోరీగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. భాస్కర్ శ్యామల ఈ సినిమాకు సినిమాటోగ్రఫీ అందించారు, అనిల్ కుమార్ అచ్చు గట్ల ఈ సినిమాకు సంభాషణలు రాయడం జరిగింది, ఈ సినిమాకు నిర్వహణ మద్రి రవికుమార్, ఎడిటర్ శిరీష్ ప్రసాద్.

## 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్'

# షూటింగ్ ప్రారంభం



షోయింగ్ బిజినెస్ బ్యానర్ పై "ప్రేమలు" చిత్రాన్ని డిస్ట్రిబ్యూట్ చేసి భారీ విజయాన్ని సాధించి అభిరుచి గల నిర్మాతగా ఎస్ఎస్ కార్తికేయ మంచి పేరు సంపాదించుకున్నారు. భారతదేశం గర్వించదగ్గ చిత్రమైన "బాహుబలి" ఫ్రాంచైజీ ని నిర్మించిన అర్కా మీడియా వర్క్స్, షోయింగ్ బిజినెస్ సంస్థలు కలిసి ప్రతిష్టాత్మక ప్రాజెక్టు "డోంట్ ట్రబుల్ ది ట్రబుల్" తో నిర్మాణంలోకి వస్తున్నట్లు ప్రకటించారు. విలక్షణ నటుడు ఫాహద్ ఫాజిల్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రను పోషిస్తున్నారు. "డోంట్ ట్రబుల్ ది ట్రబుల్" అనే థ్రిల్లింగ్ ఫాంటసీ ఎంటర్‌టైనర్ మూవీతో నూతన దర్శకుడు శశాంక్ యేలేటి తెరపై తన సత్తాను చాటుకోబోతున్నారు. ప్యాషనేట్ ప్రొడ్యూసర్స్ శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని ఈ క్రేజీ ప్రాజెక్ట్, కంటెంట్‌తో కూడిన చిత్రాన్ని నిర్మించడానికి ఎస్ఎస్ కార్తికేయతో చేతులు కలిపారు. ఆదివారం (అక్టోబర్ 19) ఈ సినిమా షఉటింగ్ ను ప్రారంభించారు. ఈరోజు ఫాహద్ ఫాజిల్ షఉటింగ్‌లో జాయిన్ అయ్యారు. ఫాహద్ ఫాజిల్, దర్శకుడు శశాంక్, నిర్మాత ఎస్ఎస్ కార్తికేయ సెట్ లో ఉన్న స్టిల్స్ షేర్ చేసి ఈ సినిమాకి సంబంధించిన ప్రకటనను చేశారు. ఈ ఫస్ట్ షెడ్యూల్ నవంబర్ 8 వరకు కొనసాగుతుందని, ఇందులోని ప్రధాన సన్నివేశాలను చిత్రీకరించనున్నామనీ మేకర్స్ తెలిపారు. ఈ మూవీని 2026 ద్వితీయార్ధంలో గ్రాండ్ రిలీజ్ చేయడానికి టీమ్ ప్లాన్ చేస్తోంది. "డోంట్ ట్రబుల్ ది ట్రబుల్" నుంచి గతంలో రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ పోస్టర్ లో మంత్రదండం, పిల్లాడు, ఫాహద్ లుక్ చూస్తుంటే ఫాంటసీ ఎంటర్‌టైనర్‌గా అందర్నీ ఆకట్టుకోనున్నట్టుగా అనిపిస్తుంది. ఈ చిత్రానికి కాల భైరవ సంగీతం అందిస్తున్నారు.


# రచ్చలేపుతున్న 'కాంతార-1'..



## కలెక్షన్లతో దూసుకుపోతుంది..

రిషబ్ శెట్టి హీరోగా, స్వీయ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కాంతార: ఛాప్టర్ 1'. 2022లో వచ్చి 'కాంతార' సినిమాకు ఇది ప్రీక్వెల్. ప్రస్తుతం ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రచ్చలేపుతోంది. కలెక్షన్ల పరంగా దూసుకుపోతుంది. విడుదలైన రెండు వారాల్లోనే రూ.717 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ హొంబలే ఫిల్మ్స్ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టింది. ఇందులో రూ.105 కోట్లు తెలుగు రాష్ట్రాల నుంచ రాబట్టినట్లు సినీ వర్గాలు వెల్లడించాయి. ఇప్పటివరకూ అత్యధిక కలెక్షన్లు రాబట్టిన రెండో కన్నడ సినిమాగా 'కాంతార: ఛాప్టర్ 1' నిలిచింది. ఈ లిస్ట్‌లో మొదటి స్థానంలో రూ.1200o కోట్లతో 'కెజిఎఫ్-2' మొదటి స్థానంలో ఉంది. అక్టోబర్ 2వ తేదీన విడుదలైన 'కాంతార: ఛాప్టర్ 1' రిలీజ్ రోజే అత్యధిక వసూళ్లు (రూ.89o కోట్లు) చేసిన కన్నడ సినిమాగా నిలిచింది. 24 గంటల్లో 'బుక్ మై షో'లో 1.28 మిలియన్లకు పైగా టికెట్లు అమ్ముడుపోయాయి. ఈ పోర్టల్‌లో ఈ ఏడాది ఈ రేంజ్‌లో టికెట్లు సేల్ కావడం విశేషం.

# కోడళ్లు తాను చెప్పినట్టే ఉండాలన్న పట్టింపుల్లేవు:



సీనియర్ స్టార్ అక్కినేని నాగార్జున ఇంట ఇటీవల కాలంలో రెండు పెళ్లిళ్లు జరిగాయి. నాగార్జున ఇద్దరు కుమారులు నాగచైతన్య, అఖిల్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. 2024లో హీరోయిన్ శోభిత దూళిపాళను చైతన్య వివాహం చేసుకోగా... ఈ ఏడాదే ముంబైకి చెందిన వ్యాపారవేత్త జైనబ్ రవ్జీను అఖిల్ పెళ్లాడారు. దీంతో కొత్త కోడళ్ల రాకతో అక్కినేని వారి ఇల్లు కళకళలాడుతోంది. ఈ నేపథ్యంలో కోడళ్లతో తన అనుబంధం గురించి నాగార్జున సతీమణి అమల మాట్లాడుతూ తమ ఇంటికి కోడళ్లు శోభిత, జైనబ్ రావడంతో తనకు గర్ల్ సర్కిల్ ఏర్పడిందని అన్నారు. వాళ్లు ఎప్పుడూ ఆనందంగా కనిపిస్తారని, వాళ్ల వల్లే జీవితం సరికొత్తగా మారిందని చెప్పారు. కోడళ్లతో ఉన్నప్పుడు భలే సరదాగా ఉంటుందని, ఇక వాళ్ల వ్యక్తిగత విషయాల్లో తాను తలదూర్చనని తెలిపారు. అలాగే ఇంట్లో వాళ్లకు ఎంతో స్వేచ్ఛ ఉంటుందని, కోడళ్లు తాను చెప్పినట్టే ఉండాలన్న పట్టింపులేమీ తనకు లేవని అమల చెప్పారు. వాళ్లు తమ తమ రంగాల్లో రాణిస్తూ బిజీగా ఉండడం వల్ల తనకు ప్రత్యేకంగా సమయం కేటాయించాలని కోరుకోనని తెలిపారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339